


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 01-03-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 167 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### అభినవ శంకరులు.. కంచి పీఠాధిపతి

## జయేంద్ర సరస్వతి శివైక్యం

- కంచి పీఠాధిపతి శివైక్యం
- ఊపిరితిత్తులతో శ్వాస సమస్య
- కంచిలోని మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో తుదిశ్వాస
- విద్యాలయాలు, వైద్యాలయాల స్థాపన
- వృద్ధాశ్రమాలు, గోశాలలు ఏర్పాటు
- సమాజాభ్యున్నతే స్వామీజీ ధ్యేయం
- నేటి ఉదయం 8 గంటలకు మహాసమాధి



కాంచీపురం: కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి (82) శివైక్యం చెందారు. కొంతకాలంగా ఆయన శ్వాస సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నారు. కంచి మఠంలోనే ఉన్న జయేంద్ర సరస్వతి వద్దకు తమిళనాడు గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ మంగళవారం వచ్చి ఆయన ఆశీర్వాదం తీసుకుని వెళ్లారు. ఆరోజు రాత్రి జయేంద్ర సరస్వతికి ఒక్కసారిగా శ్వాస సమస్యలు తలెత్తడంతో శిష్యులు కంచి మఠానికి చెందిన ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయన కు మెరుగైన చికిత్స అందించి నప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో బుధవారం ఉదయం 9 గంటల సమయంలో కంచిలోని శంకర మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు.

అభినవ శంకరులుగా ప్రసిద్ధిగాంచిన జయేంద్ర సరస్వతి 1935, జులై 18న తమిళనాడులోని మన్నార్‌గుడి సమీపంలోని ఇరుల్‌నిక్కి గ్రామంలో జన్మించారు. అసలు పేరు తరువాయి 2లో

## తెదేపా ఎన్నటికీ చిరస్థాయిగా ఉంటుంది



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఇతర పార్టీలతో తెదేపా విలీనంపై వస్తోన్న పలు ఊహాగానాలపై ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు స్పందించారు. ఏ పార్టీలోనూ తెదేపా విలీనం జరగబోదని స్పష్టంచేశారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో పార్టీ నేతలతో భేటీలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

ప్రజా సమస్యలపై నాయకులు తిరుగులేని పోరాటం చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ శ్రేయస్సు కోసం కొన్ని సార్లు ఇతర పార్టీలతో పొత్తుపెట్టుకోవడం జరుగుతుందన్నారు. జీవితంలో ఇతర పార్టీలతో తెదేపాను విలీనం చేయబోమని ఈ సందర్భంగా చంద్రబాబు తేల్చిచెప్పారు. తెదేపా చిరస్థాయిగా ఉంటుందన్నారు. తెదేపాను ఏ పార్టీలో కలిపే ప్రసక్తే ఉండదన్నారు. పార్టీ మనుగడ కోసం కార్యకర్తలు కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలని సూచించారు.

కొంతమంది నాయకులు పార్టీ వీడినా నష్టంలేదన్నారు. కార్యకర్తలు తెదేపాతోనే ఉన్నారన్నారు. అన్ని స్థాయిల్లో పార్టీ నాయకులను త్వరలోనే నియమిస్తామని అన్నారు. పార్టీని విలీనం చేస్తామని మాట్లాడే అధికారం, స్వేచ్ఛ ఎవరికీ లేవన్నారు. తెదేపా చిరస్థాయిగా ఉంటుందని స్పష్టంచేశారు.

తెదేపాను ఏ పార్టీలో కలిపే ప్రసక్తేలేదని సీఎం స్పష్టంచేశారు. పార్టీకి సంబంధించిన ఏ విషయమైనా అందరితోనూ చర్చిస్తానన్నారు.

### తిరిగిరాని లోకాలకు.. దివికేగిన

## వెండితెర దేవి

- 7 కి.మీ. మేర అంతిమ యాత్ర
- అంతిమయాత్రలో పాల్గొన్న సినీ ప్రపంచం
- మహారాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



ముంబయి: వెండితెర అతిలోక సుందరి శ్రీదేవి పార్థివ దేహం విల్లే పార్లే సమాజ్ సేవా హిందూ శ్మశాన వాటికకు చేరుకుంది. సుమారు 7 కిమీ మేర అంతిమ యాత్ర సాగింది. శ్రీదేవి పార్థివదేహాన్ని ఆమెకు ఇష్టమైన ఎరుపు రంగు కాంజీవరం చీర, ఎర్రని బొట్టు, పూలతో అలంకరించారు.

అంతిమయాత్రలో బోనీ కపూర్ కుటుంబీకులు అందరూ పాల్గొన్నారు. వారితో పాటు తమ అభిమాన నటికి కడసారి వీడ్కోలు పలికేందుకు బాలీవుడ్‌తో పాటు తెలుగు, తమిళం సినీ పరిశ్రమలకు చెందిన పలువురు ప్రముఖులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో ఆమె అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గౌరవ సూచకంగా ఆమె మృత దేహానికి త్రివర్ణ పతాకం కప్పారు.

అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. పార్థివ దేహాన్ని చూసేందుకు శ్మశాన వాటికకు వేల సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. వారందరి బాధాతప్త హృదయాల నడుమ శ్రీ(సినీ)దేవి దివికేగారు.

## కార్తి చిదంబరం అరెస్ట్



చెన్నై: కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కుమారుడు కార్తి చిదంబరం అరెస్టయ్యారు. ఐఎన్ఎక్స్ మీడియా వ్యవహారంలో ఫెరా నిబంధనలు ఉల్లంఘించినట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ ఆయన్ని అరెస్ట్ చేసింది. బుధవారం ఉదయం లండన్ నుంచి చెన్నై చేరుకున్న కార్తిని ఏడుగురు సభ్యుల సీబీఐ బృందం విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకుంది. ఆయన్ని ఢిల్లీకి తరలించనున్నట్లు సమాచారం. ఐఎన్ ఎక్స్ మీడియా అంశంలో ఫెరా నిబంధనలు ఉల్లంఘించారని కార్తిపై ఆరోపణలు ఉన్నాయి. 2007లో చిదంబరం ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ కేసులో కార్తి రూ.10 లక్షలు లంచం తీసుకున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. గత ఏడాది మేలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనపై కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సహకరించడంలేదని కార్తిని సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఐఎన్ఎక్స్ మనీ లాండరింగ్ కేసులో మంగళవారం కార్తికి చెందిన సీఏ ఎస్. భాస్కరరామన్‌కు ఢిల్లీ కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీని విధించిన విషయం తెలిసిందే.

## కోటి ఇళ్లకు 15ఎంబీపీఎస్‌తో ఇంటర్నెట్

### టీయాప్ ఫోలియో యాప్ ఆవిష్కరించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్: ఈ ఏడాది ఆఖరు నాటికి రాష్ట్రంలో కోటి ఇళ్లకు 15 ఎంబీపీఎస్ వేగంతో ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వెల్లడించారు. కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానం సామాన్యుడికి ఉపయోగపడితేనే దానికి విలువ ఉంటుందని, సమాచార శూన్యం నుంచి సమాచార విప్లవం దాకా ఎన్నో మార్పులొచ్చాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ఎలక్ట్రానిక్ సేవల విభాగం ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన టీయాప్ ఫోలియో మొబైల్ యాప్‌ను ఐటీసీ కాకతీయ హోటల్‌లో ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ విభాగాల మొబైల్ అప్లికేషన్లన్నింటినీ ఒకే వేదికగా తరువాయి 2లో

## విశాఖకు రైల్వేజోన్ కేటాయించాలి



విశాఖపట్నం: విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ కేటాయించాలని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు డిమాండ్ చేశారు. ప్రత్యేక రైల్వేజోన్ కోరుతూ బుధవారం బీవీఎన్‌సీ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన సమయంలో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని, తరువాయి 2లో




## గీతంలో జాతీయ సైన్స్ దినోత్సవం



సాగర్‌నగర్: 32వ జాతీయ సైన్స్ దినోత్సవం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆవరణలో గల సర్ సి.వి.రామన్ విగ్రహం వద్ద వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.వి.రాజగోపాల్ తదితరులు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళుల అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రసాదరావు మాట్లాడుతూ పరిమితమైన నిధులు, సౌకర్యాలు ఉన్న కాలంలోనే సర్ సి.వి.రామన్ ప్రపంచానికి ఉపయోగపడే పరిశోధనలు జరిపి నోబెల్ బహుమతిని అందుకున్నారని ఆయనను పరిశోధకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ కె.లక్ష్మిప్రసాద్,స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ వై .సత్యానారాయణ, సీనియర్ ప్రొఫెసర్‌లు అనీమా దధిచి, శరత్ చంద్రబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆధునికీకరిచిన ప్రయోగశాలలను వైస్ ఛాన్సలర్ ఆవిష్కరించారు.

### మంత్రి పేరు చెప్పి..

## మట్టి మింగారు

**విచ్చలవిడిగా మైనింగ్**

**ఇప్పటికే రూ. 100కోట్ల మట్టిని తరలించారు..**

**మైనింగ్ , రెవిన్యూ, పోలీస్ అధికారులు లంచాలకు మరిగారు..**

**మంత్రిపై మాజీ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు**



గుంటూరు: రాష్ట్ర మాజీ మంత్రి రావెల కిశోర్ బాబు బుధవారం పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నా నియోజకవర్గంలో విచ్చల విడిగా మైనింగ్ ఏర్పాటు చేసి ఇప్పటివరకు దాదాపు రూ. 100 కోట్ల మట్టిని తరలించారని ఆయన ఆరోపించారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేరుచెప్పి అశోక్ బృందం మైనింగ్ నిర్వహిస్తోందని ఆయన ఆరోపించారు. అంతేగాక మిర్చియార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు కుమారుడు అనిల్ కూడా అక్రమంగా మైనింగ్ నిర్వహించారని, ఆయనపై కేసులు కూడా నమోదయ్యాయని రావెల అన్నారు. అసలు నా నియోజకవర్గంలో ఇతర ప్రాంతాల నేతల జోక్యం ఏమిటో అర్థంగావడం లేదన్నారు. అక్రమ మైనింగ్ ను అడ్డుకోవాల్సిన మైనింగ్ , రెవిన్యూ, పోలీస్ అధికారులు లంచాలకు లొంగిపోయారని ఆరోపించారు. అలాగే కొంతమంది దుర్బుద్ధి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు.

# అకాడమీల పునరుద్ధరణపై హర్షం

విశాఖపట్నం: రాష్ట్ర సృజన , సాంస్కృతిక అకాడమీ లను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల నవ్యంధ్ర కళాకారులు రచయితల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సన్ మూర్తి హర్షం వ్యక్తం చేసారు. గతంలో వున్న అకాడమీ లను రద్దు చేసి భాషా సాంస్కృతిక శాఖను ఏర్పాటు చేసిన ప్రభుత్వం తిరిగి తాము కోరిన మేరకు నిర్ణయం చేయడం అభినందనీయం అన్నారు. సాహిత్య, సంగీత, నృత్య, నాటక, దృశ్య, జానపద, సృజన, చరిత్ర అకాడమీ లను ఏర్పాటు చేసిందన్నారు. ఈ అకాడమీలలో అన్ని ప్రాంతాల నుంచి ప్రతినిధులను నియమించాలని ఈ సందర్భంగా సన్ మూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# మూలకుద్దు హత్య కేసును చేదించిన పోలీసులు



భీమునిపట్నం భీమిలి మండలం కొత్త మూలకుద్దు గ్రామం లోజరిగిన హత్య కేసును పోలీస్ లు చేదించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో ఎ.సి.పి.బి.వి.ఎస్ నాగేశ్వరావు మాట్లాడుతూ వివాహేతర సంబంధమే ఇందుకు కారణమని నిర్ధారించారు. ధనలక్ష్మి ప్రియుని సాయం తో భర్త ప్రాణాలు తీసినట్టు విచారణ లో తేలిందని ఆయన అన్నారు. కొత్త మూలకుద్దు గ్రామం కు చెందిన దనలక్ష్మికీ అదే గ్రామానికి చెందిన కొయ్య త్రినాద్ అనే ఆటో డ్రైవర్ తో ధనలక్ష్మి కీ కొన్ని సంవత్సరాలుగా వివాహేతర సంబంధం ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు.ఈ హత్య జరగ డానికి ముందే ఇద్దరూ ఫోన్ లో మాట్లాడుకున్నట్టు ఆదారాలు లబించాయని వీరిద్దరూ అప్పలస్వామి మెడకు చున్నీ గట్టిగా బిగించి హత్య చేసారని ఆయన అన్నారు.ఇద్దరినీ ఈరోజు అరెస్ట్ చేసామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో సి.ఐ.బాల సూర్యారావు ల అండ్ ఆర్డర్ ఎస్.ఐ.పి.శ్రీనివాసు సిబ్బంది పాలుగున్నారు .

# మంగమారిపేటలో గో కార్డింగ్ పోటీలు ప్రారంభం



భీమునిపట్నం భీమిలి మండలం మంగమారిపేటలో గో కార్డింగ్ పోటీలు మీన్ మెటల్ మోటర్స్ ఆద్వర్యంలో ఎఫ్.ఎం.ఎస్ సి.ఐ పర్యవేక్షణ లో ఇంటర్నేషనల్ సిరీస్ ఆఫ్ కార్డింగ్ పోటీలు బుధవారం ప్రారంభమ య్యాయి. దేశం లోని పూణే నాగపూర్, ముంబాయి తదితర ముఖ్య మెట్రో నగరాలకు చెందిన 155 ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన రెండు వేల మంది విద్యార్థులు పాల్గున్నార.

బుధవారం జరిగిన పోటీలలో 55 జట్టులు గురువారం జరిగే ఫైనల్ పోటీలకు అర్హత సాధించాయి రెండు లక్షల విలువైన కార్డింగ్ వాహనాలను విద్యార్థులే తయారు చేసి పోటిల్లో పాల్గోనడం వేశేషం.ఇందు లో విన‌ర్స్ కీ ఐదు లక్షలు రనర్స్ కీ మూడు లక్షలు మూడో స్థానం కీ రెండు లక్షల ప్రైజ్ మనిఅందించనున్నట్టు పాటిల కన్వీనర్ శృతి శెట్టి సి.ఓ.సి. యుగళ్ తనదే చీఫ్ టెక్కికల్ అధికారి రణబీర్ గారేవల్ రేస్ డైరెక్టర్ మీర్ కులకర్ణి పాలుగ్గొన్నారు.

# చోడపల్లిలో పురిల్లు దగ్ధం



అచ్యుతాపురం: చోడపల్లి పంచాయితీ శివారు కొత్త ఊరు గ్రామంలో బుదవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక పురిల్లు దగ్ధమయింది. సుమారు 50 వేల రూపాయల ఆస్థినట్టం జరిగినట్లు బాదితులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే పందార్ల వెంకన్నకు చెందిన ఇంటి ఆవరణలో వంట చేస్తుండగా పురిల్లుకు నిప్పు అంటుకొని పూర్తిగా కాలి బూడిదైంది. దీంతో అగ్ని ప్రమాదంలో బాదిత కుటుంబాలకు చెందిన అన్ని వస్తువులూ పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న యలమంచిలి వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మండల యువజన అద్యక్షుడు గండిబోయిన వెంకట్‌తో కలిసి బాదిత కుటుంబాలకు పరామర్శించి నిత్యవసర సరుకులు అందజేసారు. కాగా చోడపల్లి విఆర్ఒ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి 40 వేల రూపాయల ఆస్థినష్టం జరిగినట్లు అంచనావేసారు.

# 40 సంఘాలతో జేఏసి ఏర్పాటు

కొయ్యూరు: బోయ, మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని, పార్లమెంట్‌లో వెంటనే గిరిజన యూనివర్శిటీ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మార్చి 4న రాష్ట్రంలో మన్యం బంద్ నిర్వహించనున్నట్లు సిపిఎం నేత ఎస్.సూరిబాబు, సిఐటియు నాయకుడు వై.అప్పలనాయుడు తెలిపారు. ఈ బంద్ నిర్వహణకు 40 సంఘాలతో సంయుక్త కార్యాచరణ కమిటీ(జేఏసి) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మన్యంలో వ్యాపారులు, వివిధ షాపుల యాజమానులు బంద్‌కు సహకరించాలని కోరారు.

## పడక్భందీగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

యలమంచిలి రూరల్: పట్టణంలో బుధవారం నుంచి పడక్భందీగా ఇంటర్ పరీక్షలు ప్రారంభయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు కొక్కిరాపల్లి బాలికల గురుకుల పాఠశాలల్లో పరీక్షలు జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 519 మంది, గురుకుల పాఠశాలలో 693 మంది పరీక్షలు రాశారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఛీప్ సూపరిండెంటెంట్ వై.గణేష్ తెలిపారు. సిసి కెమెరాల ఏర్పాటు చేసినట్లు కూడా ఆయన తెలిపారు.

### విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల అక్రమ అరెస్ట్ అన్యాయం

అచ్యుతాపురం: తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను అరెస్ట్ చేయడం అన్యాయమని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలిరాము అన్నారు. బుదవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జివిఎమ్‌సి గాంధీ విగ్రహం నుండి సిఎమ్‌ఓ ఆఫీస్‌కు ర్యాలీగా వెల్తున్న కార్మికులను పోలిసులు అరెస్ట్ చేయడాన్ని అచ్యుతాపురం సిఐటియు మండల కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం 2014 ఎన్నికల్లో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి మళ్ళీ ఎన్నికలు వస్తున్నప్పటి వరకూ పర్మినెంట్ చేయకపోవడం అన్యాయమన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిస్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు మోహన్, ధనుంజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామన్ స్ఫూర్తి..ఎందరికో దీప్తి

విజయనగరం: రామన్‌లాంటి మేధావి, విజ్ఞానవేత్త... పరిశోధకులు ఎందరికో స్ఫూర్తిని ఇచ్చిందని మహారాజా ప్రభుత్వ కళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ సాగి సన్యాశిరాజు తెలిపారు. బుధవారం ఎం.ఆర్.పిజి కళాశాలలో జాతీయ సైన్ఎస దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేంలో ఆయన ముఖ్యఅతిధిగా ప్రసంగించారు. విజ్ఞాన శాస్త్ర రంగంలో విశేషమైన కృషి చేసి నోబుల్ బహుమతిని అందుకున్నారని, భావితరాలకు ఆఫలితాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. గౌరవ అతిధిగా విచ్చేసిని మాన్సాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ డి.ఆర్.కె.రాజు మాట్లాడుతూ పూసపాటి వంశీయులు డాక్టర్ రామన్ చేస్తున్న పరిశోధనలకు అబ్బురపడి ఎంతగానో సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరక్టర్ ఎస్వీ లక్ష్మీనారాయణ, రసాయనక శాస్త్ర విభాగాచార్యులు కె.కృష్ణ కిశోర్,భౌతిక శాస్త్ర విభాగాధిపతులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నిజాయితీ..నిబద్ధతకు గుర్తింపు ఎస్పీ జి.పాలరాజు

విజయనగరం: నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.పాలరాజు అన్నారు. బుధవారం పదవీవిరమణ చేసిన కొందరి సిబ్బందిని ఆయన ఘనంగా సన్మానించా ఆత్మీయ వీడ్కోల్ క్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..విధుల్లో పనివేళలు లేకపోవటం వల్ల సహజంగా ఒత్తిడి, అనారోగ్యం, బంధుత్వాల మధ్య దూరం పెరగటం సహజమని మరలా వాటిని పునరుద్ధరించుకోవాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పనిచేఇ విధుల్లో ఏ ఆరోపణలు లేకుండా క్రమశిక్షణతో పదవీవిరమణ చేస్తున్న సిబ్బందినిఅభినందించారు. పదవీవిరమణ చేసిన స్పెషల్ బ్రాంచ్ ఏ.ఎస్.ఐ మేడిద జోగారావు ,మహిళా పోలస్ స్టేషన్ కానిస్టేబుళ్లు గణపతి పట్నాయిక్, బొబ్బిలి ట్రాఫిక్ ఆకుల జ్ఞానప్రకాష్, లను ఈ సదర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్పీఅట్టాడ వేంకట రమణ, చక్రవర్తి, త్రినాధ్, ఏ.ఆర్.డిఎస్పీ ఏ. హనుమంతుస్పెషల్‌బ్రాంచ్ సి.ఐ జి.రామకృష్ణ ఎస్.ఐ ఇస్మాయిల్ పోలీసు సంఘ అధ్యక్షులు ఎం.వి.ఆర్.సింహాచలం, పి.ఆర్.ఓ పి.వి.ఎస్.ఎస్.కోటేశ్వరావు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**-సర్వం సిద్ధం చేసిన అధికారులు**

**-ప్రాశాంతంగా మొదటి రోజు పరీక్షలు**

గాజువాక: రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభంమైయ్యాయి. ఈ నెల 28వ తేదీ నుంచి మార్చి 19వ తేదీవరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేసారు. విద్యార్దులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా వుండేటట్లు ఏర్పాట్లు చేసారు. గాజువాక ప్రాంతంలో జరగనున్న ఇంటర్ పరీక్షలకు విధ్యాశాఖ అధికారులు పరీక్ష సెంటర్లును ఏర్పాటు చేసారు. గాజువాక ప్రాంతానికి 13 సెంటర్లలో పరీక్షలు ప్రారంభం కాగా వాటిలో పరవాడ, దువ్వాడ సెంటర్లుఉన్నాయి. గాజువాకలో నిర్వహించనున్న సెంటర్లను అధికారులు ప్రకటించారు. విశాఖ డైరీ జూనియర్ కళాశాల, చైతన్యనగర్ ప్రాంతంలోగల నారాయణ కళాశాల, శ్రీనగర్‌లో శ్రీకృష్ణ జూనియర్ కళాశాల, ఏవికె జూనియర్ కళాశాల, ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల, చైతన్య జూనియర్ కళాశాల, శ్రామిక నగర్‌లోని యంవిఆర్ జూనియర్ కళాశాల, ఉక్కునగరంలోని చైతన్య జూనియర్ కళాశాల, యంవిఎవిపి జూనియర్ కళాశాల, కూర్మన్న పాలెంలోని నారాయణ కళాశాల, గవర్నమెంటు జూనియర్ కళాశాల, పరవాడ కళాశాల కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. పరీక్షలు ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 12గం. వరకు జరుతున్నట్లు తెలిపారు. పరీక్షలు జరుగుతున్న కేంద్రాల వద్ద నుంచి 200మీ లోపు ఎవరినీ అనుమతించేది లేదని, 144సెక్షన్ అమలలో ఉందని అధికారులు తెలిపారు. పరీక్షలు హాజరు కాగల అభ్యర్ధులు గంట ముందుగా చేరుకోవాలని అధికారులు తెలిపారు. అయితే పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు జరగడంతో అధికారులు ఊపిరి పీల్చికున్నారు. సౌత్ ఏసిపి జె.రామ్మోహన్‌రావు పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తును చేపట్టారు.

## కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన, తెపోత్సవం

భీమునిపట్నం స్థానిక కృష్ణా కోలని లో కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ రోజు ఉదయం ఐదు గంటల నుండి సుప్రభాత సేవ,ప్రభాత ఆరాధన తొమ్మిది గంటలకు వైభవ లక్ష్మి కి సామూహిక కుంకుమార్చన ఆలయ ప్రధాన అర్చకులు జి.వి.అప్పలాచార్యులు గణంగా నిర్వహించారు. ఈ సామూహిక కుంకుమార్చనలకు భక్తులు అధిక సంఖ్యలో పాలుగున్నారు.అనంతరం భక్తులకు కి తీర్ధ ప్రసాదాలు అందజేశారు సాయంత్రం నాలుగు గంటలకు పట్టణ పుర వీధులలో మేళ తాళాల తో వివిధ నెల వేషాలతో శ్రీ వారిని గరుడోత్సవం రదోత్సవం కార్యక్రమం గణంగా జరిగింది.రాత్రి ఎనిమిది గంటలకు తెపోత్సవం సాగరసంగం లో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం లో అద్యక్షులు గాడు.అప్పలనాయుడు ,కార్యదర్శి రేలంగి.వెంకట అప్పలనర్సయ,కోశాధికారి ఆదిమూలం. నాగరాజు, సభ్యులు ముత్యాలరావు ,జి.సన్యాసిరావు,సన్నిబాబు , తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్రీడా అకాడమీ

**జిల్లా కేంద్రంలో శాయ్ బృందం పర్యటన**

విజయనగరం : జిల్లా కేంద్రంలో క్రీడా అకాడమీ ఏర్పాటుకు మార్గం సుగమమయ్యింది. విజ్జీ స్టేడియంలో పలు క్రీడాంశాలకు సంబంధించి మౌలిక వసతులు ఉన్న దృష్ట్యా ఇక్కడ క్రీడా అకాడమీ ఏర్పాటుకోసం రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ప్రతిపాదించింది. ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన సంస్థ ఎం.డి. బంగార్రాజు ఇదే విషయమై ఇక్కడి అధికారులతో చర్చించి వెళ్లారు. అనంతరం ఇదే అంశంపై పరిశీలనకు భారత క్రీడా ప్రాధికార సంస్థ(శాయ్) బృందం విజ్జీ స్టేడియంను బుధవారం పరిశీలించింది. శాయ్‌కు చెందిన బెంగళూరు ప్రాంతీయ కేంద్రంలోని సహాయ సంచాలకులు బసవరాజ్ నేతృత్వంలో వాలీబాల్ కోచ్ సత్యనారాయణ, శాప్ డి.ఇ. స్వామి తదితరులు విజ్జీ స్టేడియంలోని క్రీడా వసతులను పరిశీలించారు. ఇక్కడ శిక్షణ పొందే క్రీడాకారులకు తగిన వసతి సదుపాయాలు కల్పించడం కూడా ముఖ్యమని, అందువల్ల వారికి తగిన వసతి, నీటిసరఫరా, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు ఉన్నదీ లేనిదీ పరిశీలిస్తున్నట్టు శాయ్ అధికారి బసవరాజ్ చెప్పారు. ఈ ప్రాంతంలో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడల్లో అధికంగా ఆసక్తి చూపుతున్నందు ఈ క్రీడాంశాల్లోనే అకాడమీ ఏర్పాటయ్యే అవకాశం వుందన్నారు. క్రీడాకారుల కోసం తాత్కాలికంగా విజ్జీ స్టేడియంకు సమీపంలోని మహర్షి వేదవిద్య పాఠశాల భవనాన్ని కూడా ఈ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా శాప్ డి.ఇ. స్వామి మాట్లాడుతూ క్రీడా అకాడమీల ఏర్పాటుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు ఇప్పటికే మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం ఇది టెండర్ల దశలో వుందన్నారు. విజ్జీ స్టేడియంలో శాప్ నుండి విడుదలైన రూ.2 కోట్ల నిధులతో క్యాంటీన్, బట్టలు మార్చుకునే గదులు, మరుగుదొడ్ల, నిర్మాణం జరుగుతున్నాయని, స్టేడియంను చదును చేసే కార్యక్రమం పూర్తయ్యిందన్నారు. విశాఖ జిల్లా కొమ్మాదిలో కూడా ఇదే తరహాలో క్రీడా అకాడమీ ఏర్పాటు కానుందన్నారు. విజ్జీ స్టేడియంలో యోగ శిక్షణ కేంద్రం పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నట్టు తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

## అభినవ శంకరులు.. కంచి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి శివైక్యం

సుబ్రహ్మణ్య మహాదేవ అయ్యర్. చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి అనంతరం 1954, మార్చి 24న కంచి పీఠానికి 69వ పీఠాధిపతిగా నియమితులయ్యారు. అనంతరం ఆయన పేరును జయేంద్ర సరస్వతిగా మార్చుకున్నారు. సనాతన ధర్మ పరిరక్షణలో జయేంద్ర సరస్వతి వారిది ఓ స్వర్ణయుగంగా చెపుతుంటారు. చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి అడుగుజాడల్లో నడిచేందుకు 18వ ఏట సన్యాస ఆశ్రమం స్వీకరించిన జయేంద్ర సరస్వతి సమాజ అభ్యున్నతి కార్యక్రమాలు నిర్వహించాలని గట్టిగా విశ్వసించేవారు. ఆలయాలతో పాటు విద్యాలయాలు, వైద్యశాలలు అవసరమని భావించారు. దీంతో పాఠశాలల నుంచి వర్శిటీ వరకూ విద్యాభివృద్ధిలోనూ భాగస్వాములయ్యారు. నిరుపేదల కోసం పలు చోట్ల వైద్యశాలలను నెలకొల్పారు. వయోవృద్ధుల కోసం వృద్ధాశ్రమాలు, గోవుల రక్షణకు గోశాలలు ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా ఆలయాల నిర్వహణకు ఇతోధికంగా ఆర్థిక సాయం సైతం అందించారు. జయేంద్ర సర్వస్వతి స్వామి వారు తన సందేశాల ద్వారా ప్రజల్లో చైతన్య కాంతులు నింపారు. జయేంద్ర సరస్వతి నేతృత్వంలో కంచి పీఠం అనేక సామాజిక కార్యక్రమాలను చేపడుతోంది. ఆయన ఆధ్వర్యంలో కంచి పీఠం మరింతగా వృద్ధి చెందింది. మఠం ఆధ్వర్యంలో చెన్నైలోని శంకర నేత్రాలయ, అసోంలోని గౌహతి వద్ద శంకర దేవ నేత్రాలయ వంటివి స్థాపించారు. అనేక పాఠశాలలు, పిల్లల ఆసుపత్రి, హిందూ మిషన్ ఆసుపత్రి వంటివి సైతం కంచి పీఠం నిర్వహిస్తోంది. జయేంద్ర సరస్వతి స్వామి భౌతికకాయాన్ని ఆసుపత్రి నుంచి కంచి మఠానికి తీసుకుని వచ్చారు. అనంతరం ఆయన పార్థివదేహానికి శాంతి పూజ తదితర శాస్త్రోక్తమైన పూజలు నిర్వహించి ప్రజల సందర్శనార్థం ఉంచే ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయన మరణ వార్త తెలియగానే కాంచీపురం, చెన్నై తదితర ప్రాంతాల నుంచి భక్తులు కడసారి దర్శనానికి పెద్ద ఎత్తున మఠానికి తరలివస్తున్నారు. మరోవైపు ఆయన మహాసమాధి తదితర కార్యక్రమ వివరాలను త్వరలో వెల్లడిస్తామని కంచి పీఠం మేనేజర్ సుందరేశ అయ్యర్ తెలిపారు. గురువారం ఉదయం 8 గంటలకు జయేంద్ర సరస్వతి మహాసమాధి కానున్నారు. చంద్రశేఖరేంద్ర సరస్వతి బృందావనం పక్కనే మహాసమాధికి ఆయన శిష్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. అంతవరకు ఆయన పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచుతారు.

## కోటి ఇళ్లకు 15ఎంబీపీఎస్‌తో ఇంటర్నెట్

టీ యాప్ ఫోలియోలో పొందుపర్చడం వల్ల వినియోగదారులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం 150 సేవలతో ప్రారంభమైన ఈ యాప్‌లో ఈ ఏడాది చివరి నాటికి వెయ్యి సేవలు అందిస్తామన్నారు. మీసేవ ద్వారా పొందుతున్న సేవలన్నింటినీ ఇకపై ఈ యాప్ ద్వారానే పొందవచ్చన్నారు. ఈ ఏడాది చివరి నాటికి టీ ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని కోటి ఇళ్లకు 15 ఎంబీపీఎస్ వేగంతో అంతర్జాలాన్ని అందిస్తామన్నారు. టీ ఫైబర్ ద్వారా ఇంటి నుంచే నేరుగా ప్రభుత్వాధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడి తమ సమస్యలు పరిష్కరించుకునే రోజులు త్వరలో రాబోతున్నాయని కేటీఆర్ అన్నారు. టీ యాప్ ఫోలియో వల్ల మీసేవ ఆపరేటర్లకు నష్టం వాటిల్లకుండా చూసేందుకు వారికి అదనంగా మరిన్ని సర్వీసులు అందిస్తామని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు లేకపోయినా ఫీచర్ ఫోన్ల ద్వారా కూడా టీ యాప్ ఫోలియో సేవలు అందుతాయని మీసేవ రాష్ట్ర కమిషనర్ వెంకటేశ్వరరావు వివరించారు. కార్యక్రమంలో ఎంపీ బూర నర్సయ్య గౌడ్, డీజీపీ మహేందర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారీ, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖకు రైల్వేజోన్ కేటాయించాలి

దాన్ని అమలు చేయడంలో మాత్రం వైఫల్యం చెందిందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ, రైల్వేజోన్ తదితర హామీలను సాధించుకోవడంలో తెదేపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విభజనతో పూర్తిగా అన్యాయానికి గురైన రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్ నర్సింగరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి, సీపీఎం నాయకులు కె.లోకనాథం, డాక్టర్ బి.గంగారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీదేవి అంత్యక్రియలకు హాజరైన సినీ నటులు

# పేటియమ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి : లక్ష్మిప్రసన్న



కాకినాడ : కేంద్రప్రభత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ద్వారా చెల్లింపులు చేసినయెడల ఎటువంటి అదనపు రుసుములు చెల్లించనవసరం లేదని కాకినాడ నగరపాలక సంస్థ బి.జె.పి. ఫ్లోర్‌లీడర్ సాలగ్రామ లక్ష్మిప్రసన్న అన్నారు. 36వ వార్డులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొని ఈ నూతన విధానంపై నగరప్రజలకు కొంతవరకు అవగాహన వున్నప్పటికి గ్రామీణ ప్రజలకు పూర్తిగా అవగాహన లేకపోవడంవల్ల అమలులో కొంత జాప్యం జరుగుతోందన్నారు. ఈ విధానంపై ప్రజలలో అవగాహన కల్పించడానికి బ్యాంకులతో పాటు స్వచ్ఛంద సంస్థలుకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తంచేసారు. డిమానిటేషన్ ప్రవేశపెట్టిన నాటి నుండి ప్రజలు నగదుకు ఇబ్బంది పడకుండా ఆన్‌లైన్‌ద్వారా లావాదేవీలు చేసుకోవడానికి కేంద్రప్రభుత్వం పేటియమ్ విధానాన్ని ఆచరణలోకి తీసుకువచ్చిందన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్స్‌బ్యాంక్ మరియు కోటక్ మహేంద్ర వంటి పలు బ్యాంకులతో అనుసంధానం చేసుకుంటూ పేటియమ్ బ్యాంక్ విధానానికి కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు అరుణ్ జైట్లీ ప్రజలకు అందజేసారని ఆమెగుర్తుచేసారు. లావాదేవీలందు ఎటుంవంటి రుసుము చెల్లించవలసిన పనిలేదని, సేవా పన్ను కూడా ఉండదని మొబైల్‌ద్వారా అన్నిసేవలను సులువుగా పొందుతు నగదు చెల్లింపులు చేసుకోవచ్చని ఆమె వివరించారు.

## పాఠశాల స్థాయినుండే రోటరీ సేవ : వీరభద్రారెడ్డి

కాకినాడ : సామాజకిసేవా కార్యక్రమాలలో పిల్లలను భాగస్వామ్యం చేయడంద్వారా భవిష్యత్‌లో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు ఎంతో వీలుంటుందని రోటరీ గవర్నర్ ఎలక్ట్ ఎమ్. వీరభద్రారెడ్డి (బాబి) అన్నారు. రోటరీ స్మార్ట్‌సిటీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కాకినాడ పబ్లిక్ స్కూల్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ఇంట్రాక్ట్ క్లబ్‌ను లాంఛనంగా ప్రారంభించిన బాబి సభలో మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఇంట్రాక్ట్ క్లబ్ కళాశాల స్థాయిలో రోటరాక్ట్ క్లబ్‌లు అనంతరం రోటరీ క్లబ్‌లుగా మూడు విభాగాలుగా అంతర్జాతీయ రోటరీ ఏర్పాటు చేసిందని చెప్పారు. పాఠశాల స్థాయిలో పిల్లలమధ్య స్నేహభావంతో పరస్పర సహకార భావాన్నికూడా ఇంట్రాక్ట్ క్లబ్ ద్వారా పరిచయం చేయబడుతుందని పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవడానికి కూడా కొత్త ఆలచనలను కలుగ జేసి తద్వారా పిల్లలకు తమ పరిసరాలలో ఎలా జీవనం సాగించాలో అవగాహన ఏర్పడుతుందన్నారు. కాకినాడ పబ్లిక్ స్కూల్ సర్వోదయా ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త కార్యదర్శి ఆర్.కె. విశ్వనాధరావు మాట్లాడుతూ పిల్లల్లో సేవా అనే అంశాన్ని నేర్పించడంద్వారా చదువుతో పాటు సామాజిక పరిస్థితులను అవగాహన చేసుకుంటారని అన్నారు. రోటరీ క్లబ్‌లు కాకినాడలో ఎంతో అభివృద్ధిచెందుతూ ప్రజలతో పాటు పాఠశాలలోని విద్యార్థులుకు కూడా పరిచయంచేసే కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో స్మార్ట్ సిటీ క్లబ్ వాకచర్లరవి, కార్యదర్శి కురెళ్ళ సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ ర్యాంక్, శత శాతం ఉత్తీర్ణత సాధించండి

**- జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్**

- **కె.డి.పి.ఎం. హైస్కూల్ సందర్శన**
- **విద్యార్థులకు తర్ఫీదుపై ఆరా**
- **ఏఏ సబ్జెక్ట్‌లలో వెనుకబడిన ఉన్నారో చూడండి**
- **విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలి, కష్టపడాలి**
- **డి2 సెక్షన్‌లోని 41 మందికి హితవు**
- **ఉపాధ్యాయుల తర్ఫీదు అంశాల పరిశీలన**
- **కొంచెం శ్రమిస్తే శతశాతం ఫలితాలు**
- **స్మార్ట్ సిటీ పనుల పరిశీలన**



విశాఖపట్నం : ఎస్.ఎస్.సి. విద్యార్థులు ఉత్తమ ర్యాంక్, శతశాతం ఉత్తీర్ణతపై దృష్టి పెట్టాలని జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. కె.డి.పి.ఎం. హైస్కూల్‌ను బుధవాంర సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.సి. విద్యార్థులకు ఇస్తున్న తర్ఫీదు గురించి ఆరా తీశారు. ఏ.ఏ. సెబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో, ఆ సబ్జెక్టులలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా శత శాతం ఫలితాలు సాధించేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు ఎస్.ఎస్.సిలో ఉత్తీర్ణులు కావాలని, అందుకు కొంచెం శ్రమించాలని హితవు పలికారు. డి2 సెక్షన్‌కు చెందిన 41 మంది విద్యార్థులకు పేరుపేరున వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల తర్ఫీదు అంశాలను పరిశీలించి కొంచెం శ్రమిస్తే శత శాతం ఫలితాలు సాధ్య పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం స్మార్ట్ సిటీ పనులను పరిశీలించి పనులకు వేగవంతం చేయాలని ఆదేశించారు. పర్యటనలో అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్.ఎస్. వర్మ, డి.ఇ.ఓ.బి. లక్ష్మినరస, ఇ.ఇ. సుధాకర్, హెడ్మాస్టన్, డి.ఎ. నాయుడు, అందరు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని ఆపాలి



అనకాపల్లి : నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త యల్లపు శ్రీకృష్ణ దేవరాయులు జీవీఎంసీ కమీషనర్‌కు, అసిస్టెంట్ సీటి ప్లానర్ (ఏసిపి) కి బుధవారం ఫిర్యాదు చేసారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్‌గేట్ ఎదురుగా వివాదంలో ఉన్న స్థలంలో ఎటువంటి అనుమతులు ప్లాన్ తీసుకోకుండా నిర్మిస్తున్న శరగడం వెంకట శివ సత్య నారాయణపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు దృష్టిలో పడకుండా పగలు కాకుండా రాత్రుళ్లు మాత్రమే నిర్మాణం చేస్తూ ఇప్పటికే రెండు ఫ్లోర్ నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు.



జీవిఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి తక్షణమే అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని యల్లపు శ్రీకృష్ణ దేవరాయులు కోరారు.

# శాస్త్రీయ దృక్పథాలు ప్రగతికి సోపానాలు

వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

ఆంధ్రాయూనివర్శిటీ : శాస్త్రీయ దృక్పథాలతో సాగడం ప్రగతికి సోపానంగా నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం వద్ద నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం దేశంలో పెంపొందించడానికి నిరంతరం కృషిజరుగుతోందన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం సైన్స్ కళాశాల ఎంతో దూరదృష్టిరో స్థాపించి లక్షలాదిమంది మేధావులను దేశానికి అందించిందన్నారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రారంభం నుంచి విశిష్ట కోర్సులను నిర్వహిస్తోందన్నారు. నోబెల్ బహుమతి సాధించిన సర్ సి.వి రామన్ ఆంధ్రవిశ్వ విద్యాలయం విశిష్ట ఆచార్యునిగా సేవలందించారన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సి.వి రామన్‌కు మంచి అనుబంధం కలిగి ఉన్నారన్నారు. అనంతరం ఏయూ జియోఫిజిక్స్, భౌతిక శాస్త్ర విభాగాలలోని సి.వి రామన్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, అకడమిక్ డీన్ కె.నిరంజన్, విద్యార్థి వ్యవహారాల డీన్ జి.సుధాకర్, ఆచార్యులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

# వెటరన్ క్రీడాకారిణి కి బంగారు పతకం



భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్ కు చెందిన వెటరన్ క్రీడాకారిణి కందుకూరి. లావణ్యకు ఈ నెల 21 నుంచి 25 వరకూ బెంగుళూరు లో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథిలిటిక్స్ పోటిలలో 50 ఏళ్ళు పైబడిన విభాగం లో 300 మీటర్ల హర్డిల్స్ లో బంగారం పథకం సాధించారు.రెండు వేల మీటర్ల స్టిపుల్ చేజ్ ,800 మీటర్ల పరుగు లలో ఆరవ స్థానం పొందదారు.ఆమె జాతీయ క్రీడా పోటిల్లో రాణించి సెప్టెంబర్ లో స్పెయిన్ లో జరగబోవు అంతర్జాతీయ పోటిల్లో పాలుగోవటానికి అర్హత సాధించారు .ఈమె ఇదివరలో చైనా, తైవాన్,శ్రీలంక లలో జరిగిన పోటిలలో పాలుగొని పథకాలు సాధించారు.

# భీమిలిలో జాతీయ సైన్స్ దినోత్సవం

భీమునిపట్నం : స్థానిక ఎం.హెచ్. స్కూల్ లో జాతీయ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెర్ విద్యార్థుల చే నిర్వహించారు. ఈ పాఠసాల హెచ్ ఎం సిహెచ్ సింహాచలం ఆద్వర్యం లో జరిగాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.వి.రామన్ కని పెట్టిన రామన్ ఎఫెక్ట్ ఇదే రోజు ధ్రువ పర్చిన సందర్భంగా బారత ప్రభుత్వం జాతీయ సైన్స్ డే దినోత్సవం గా ప్రకటించారని విద్యార్దులకు ఈ కార్యక్రమం వలన పరిశోధన బావం,శాస్త్రీయ ఆలోచన అలవడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎ.రామకృష్ణ,వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**అద్దెకు వాహనము**

ప్రకటన నెం.: eT-Siding-WAT-01-2018, తేదీ. 21.02.2018

పని పేరు: సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (సైడింగ్), వాల్తేరు డివిజన్ వారి వాడకం కొరకు 01 (ఒకటి) రోడ్ వాహనము (టాటా సుమో లేదా అటువంటిది/ (నాన్-ఏసి రోడ్ వాహనము) 10 (పది) నెలలు కాలంనకు అద్దెకు సరఫరా చేయుట.

పని విలువ సుమారు: ₹ 3,06,178/-, బయానా: ₹ 6,130/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 1,180/-, పని పూర్తి చేయు కాలం: 10 నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 05.04.2018న 1330 గంటలకు

టెండరు ప్రకటన నెం. eT-WAT-South-39-2018, తేదీ. 22.02.2018

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ట్రాక్) వాల్తేరు వారు సెక్షన్ యొక్క అధికార విధులు, తనిఖీ మరియు మెయింటెనెన్స్‌కు సంబంధించి వాడకం కొరకు అద్దెకు 01 (ఒకటి) ఎసి రోడ్ వాహనము (MUV) టాటా సుమో/మహింద్రా బొలెరో లేదా తత్ సమానమైనది 24 నెలలు (రెండు సంవత్సరాలు) కాలంనకు సరఫరా చేయుట.

పని విలువ సుమారు: ₹ 7,65,049.78, బయానా: ₹ 15,310/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360/-, పని పూర్తి చేయు కాలం: 24 నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 03.04.2018న 1330 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాసీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-754/I/17-18


హాజరు చాలక ఇంటర్ పరిక్షలు రాయలేక పోయిన

## పదిహేను మంది సైన్స్ విద్యార్థులు

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో పదిహేను మంది సైన్స్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఇంగ్లీషు పరీక్ష రాయలేకపోయారు. కాలేజి సిబ్బంది ని వివరణ ఆడుగ గా హాజరు తక్కువ అయిందని చెప్పారు. ఇదివరలో హాజరు తగ్గితే మెడికల్ సర్టిఫికేట్ సబ్ మిట్ చేస్తే పరీక్షలు రాసేవారు ఇప్పుడు సైన్స్ విద్యార్థులకు ఆ పద్దతి లేక పోవడం విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు. విద్యార్థులు నిరాశతో వెనుతిరిగారు.

# మెయిన్ సూయిజ్‌ఫారంలో చెత్త, డెబ్రిస్ సక్రమంగా తరలించాలి

**- జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్**

**- ఎం.ఎస్.ఫ్ - 3 సందర్శన, హాజరు పట్టి పరిశీలన- ఎం.ఎస్.ఫ్ లో చెత్త, డెబ్రిస్, సక్రమంగా తరలించాలి**


**- ఉదయం 6.15 నిమిషాలకు డ్రైవర్లు, సిబ్బంది విధులకు హాజరు కావాలి**

**-‍ నగర పరిశుభ్రత స్వచ్ఛ సర్వేక్షణ్ నిరంతర ప్రక్రియ కావాలి**



విశాఖపట్నం : ఎం.ఎస్.ఎఫ్. మెయిన్ సూయల్ ఫారం-3లో చెత్త, డెబ్రిస్‌ను సక్రమంగా నిరంతరం తరలించాలని జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. మూడవ జోన్‌లో చెత్త తరలింపు కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎం.ఎస్.ఎఫ్‌లో చెత్త, డెబ్రిస్‌ను ఎప్పటికప్పుడు తరలించడం ద్వారా స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యం నెరవేర్చాలని పేర్కొన్నారు. ఉదయం 6.15 నిమిషాలకే డ్రైవర్లు, సిబ్బంది విధు లకు హాజరయ్యేలా చూడాలని ఆదేశిం చారు. ఎం.ఎస్.ఫ్ పరిసరాలను మరింత పరిశుభ్రపరచాలని ఎ.ఎం.ఓ.హెచ్. డా॥సుధాకర్‌ను ఆదేశించారు. హాజరు పట్టీని పరిశీలించి పలు సూచనలు చేశారు. రోడ్లపై చెత్తాచెదారం వేస్తున్న షాపు యజమానులకు జరిమానా విధించాలని ఆదేశించారు. మార్చి నెల నుండి స్వచ్ఛ భారత్‌లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. స్వచ్ఛ సర్వేక్షణ్, పెట్టుబడుల సమావేశం సందర్భంగా నిర్వహించిన పారిశుద్ధ్య కార్య క్రమాలు, తదితర బాధ్యతలు సక్రమంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని కమిషనర్ హరినారాయణన్ అభినందించారు. నగర పరిశుభ్రతకు స్వచ్ఛ సర్వేక్షణ్ నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని అభిలషించారు.పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఎ.ఎం.ఓ.హెచ్. డా॥ సుధా కర్, ఇఇ గణేష్ కుమార్, డి.ఇ. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న హుండీ లెక్కింపు



సింహాచలం : సింహాచలం శ్రీ వరహాలక్ష్మి నారసింహస్వామి వారికి భక్తులు సమర్పించిన నగదు మరియు ఇతరకానుకుల లెక్కింపు కార్యక్రమం దేవస్థాన సిబ్బంది మరియు సేవకుల పాల్గొనగా దేవస్థాన ఈ ఓ కె .రామాచంద్రమోహన్ పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమం జరిగింది 19 రోజులకు గాను నగదు, కాయిన్స్ రూపంలో 64 లక్షల 97 వేల 325 రూపాయల కాగా బంగారం 52 గ్రా 110 మిల్లీలు వెండి 5,455,000 గ్రాంలు స్వామి కి చేకూరింది ఈ కార్యక్రమంలో ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ ఏ ఈ వో వై శ్రీనివసరావు సూపెర్డెంట్ కె.తిరుమలేశ్వర్రావు ఇతర దేవస్థాన సిబ్బంది లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

VIZAG ...ahead

**'e' Procurement Tender Notice No.16/2017-18/ EE-I(WS-M)/DB, Dt:26-02-2018**

స్వచ్ఛ ఆంధ్ర

| | | EE Level |
|---|---|---|
| 1. | Number of works | : 5 Nos |
| 2. | Value of Work (Rs. In Lakhs) | : Rs.29.20 Lakhs |
| 3. | Down Loading Starting Date | : 27-02-2018 @ 05.00 PM |
| 4. | Down Loading End Date | : 14-03-2018 @ 02.00 PM |
| 5. | Last date of submission Bid | : 14-03-2018 @ 03.30 PM |
| 6. | Date of opening Tenders | : 14-03-2018 @ 04.00 PM |

స్వచ్ఛ విశాఖ

**Note:** For any other details required in respect of above tender notice, please contact **EE-I** before applying for tender schedules and visit VSP.

@ www.apeprocurement.gov.in EE-I(WS-M)

స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం - స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం


# ఆటల వలన శరీర ధారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతుంది

**ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి**



వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

సబ్బవరం: ఆటల వలన శరీర దారుఢ్యమే కాకుండా మానసిక ప్రశాంతత కలుగుతుందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలో పరదేశిమాంబ పండగ సందర్భంగా జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ పోటీలు ఎంపీటీసీ బోకం అర్జునుడు, బోకం శ్రీరామమూర్తి తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో వారి ఆర్థిక సహాయంతో జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బండారు పాల్గొని పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ ఆటవలన శరీర దారుఢ్యమే కాకుండా మానసిక ప్రశాంతత కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి జట్టు గెలుపే ముఖ్యంగా ఎంచుకోవాలన్నారు. రాష్ట్ర, దేశ అంతర్‌జాతీయ క్రీడలలో పాల్గొని మన దేశానికి ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకుని రావాలని క్రీడాకారులను కోరారు. క్రీడలలో పాల్గొన్న విజేతలకు ఎంపీటీసీ అర్జునుడు, బోకం శ్రీరామమూర్తిల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారు. మొదటి బహుమతిగా రూ.8, 000లు, రెండవ బహుమతిగా రూ.6,000లు, మూడవ బహుమతిగా రూ.4,000లు, నాల్గవ బహుమతిగా రూ.3,000లు, ఐదవ బహుమతిగా రూ.2,000లు వుంటాయని క్రీడలను ప్రోత్సహించిన నాయకులు తెలిపారు.



## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

తాణాం గ్రామం అభివృద్ధిపై జడ్పీటిసికి ఎమ్మెల్యే ప్రశంసలు

పరవాడ: మండలం లోని కన్నూరులో ప్రభుత్వ నిథులు రూ.16లక్షలతో నిర్మించిన పంచాయితీ భవనాన్ని బుధవారం పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యానారయణ మూర్తి ప్రారంభించారు. అలాగే తాణం గ్రామం లో మైలాన్ ఫార్మా కంపినీ సిఎస్ఆర్ లో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో రూ.15 లక్షలు వెచ్చించి నిర్మించిన డైనింగ్ హాలు ,బాలుర వసతి గృహంలో రూ.5లక్షరు తో నిర్మించిన నీటి శుద్ధ ప్లాంట్ ను,ఫార్మాజెల్ కంపీనీ సిఎస్ ఆర్ భాగంగా రూ.3.94 లక్షలు తో ప్రాధమిక పాఠశాలకు ఆటవస్తువులు,బెంచీలను బండారు చేతులమీదగా ప్రారంభించారు. ఈ సందర్బంగా బండారు మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమలు చేస్తున్న సేవలను కోని యాడారు. తాణాం గ్రామం అబివృద్ధికై నిరంతరము కృషి చేస్తున్న జిల్లాప్రాదేశిక సభ్యులైన పైలజగన్నాదరావుకుమరియుతాణాం సర్పంచ్ పైలపద్మపై ఎమ్మెల్యేబండారు సత్య నారాయణమూర్తి ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రపభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పదకాలు అన్నిప్రతిఒక్కరునద్వినియోగంపరిచికోవాలనిఅన్నారు.ఈ కార్యక్రమం లో పరవాడజెడ్పీటీసీ పైల జగన్నాధరావు, పరవాడ ఎంపిపిమానవరపు అప్పలనాయుడు, ఎఫ్ సిఐమెంబర్ పైలసన్యాశిరాజు, తాణాంసర్పంచ్ పైలపద్మ,కన్నూరుసర్పంచ్ మడక రాజులనాయుడు,జిల్లాకార్య నిర్వహక కార్యదర్శి రౌతు శ్రీనువాసు, ఎంపిటిసి గంట్లపైడిరాజులక్ష్మి, మాజి ఎంపిపి మాదంశెట్టి నీలబాబు, మండలపార్టి అద్యక్షుడుబొండా సన్ని దేముడు, పెదముషిడివాడ ఎంపిటిసి సాలాపు గోవింధ అమ్మాజి, మండలటిడిపిప్రదాన కార్యదర్శిపైలరామచంద్రరావు, రెడ్డిశ్రీనువాసురావు, తాడి మాజిసర్పంచ్ బొడ్డిపల్లిఅప్పారావు,ఎమ్ డి ఓ కె.కరుణకుమారి, ఈవార్డుహేమ సుందర్రావు,కన్నూరు కార్యదర్శి యస్ .ప్రసన్నకుమార్ మండలం లోని సర్పంచ్ లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.


PARTICULARS OF OWNERSHIP IN RESPECT OF

**VIJAYABHANU**

FORM IV

(See Rule 8)

| | | |
|---|---|---|
| 1. Place of Publicaiton | : | VISAKHAPATNAM |
| 2. Periodicity of Publication | : | Daily |
| 3. Printer's | | |
| a. Name | : | Bete Chandra Sekhar |
| b.Whether Citizen of India | : | Yes |
| c. Address | : | # 9-3-17, Pithapuram Colony Visakhapatnam-530 003 AP. |
| 4. Publisher's | | |
| a. Name | : | Bete Chandra Sekhar |
| b.Whether Citizen of India | : | Yes |
| c. Address | : | # 9-3-17, Pithapuram Colony Visakhapatnam-530 003 AP. |
| 5. Editor's | | |
| a. Name | : | Bete Chandra Sekhar |
| b.Whether Citizen of India | : | Yes |
| c. Address | : | # 9-3-17, Pithapuram Colony Visakhapatnam-530 003 AP. |
| 6. Name and Address of Individual who own the Newspaper and Partners or shareholders holding more than one per cent of the total Capital. | : | M/s.Vijayabhanu Publications (P)Ltd., # 9-3-17, Pithapuram Colony Visakhapatnam-530 003. AP. |
| | | 1. Bete Chandra Sekhar 9-2-18/1, Pithapuram Colony, Visakhapatnam - 530 003 AP. |
| | | 2. Bete Rukmini 9-2-18/1, Pithapuram Colony, Visakhapatnam - 530 003 AP. |
| | | 3. B. Sai Trilok 9-2-18/1, Pithapuram Colony, Visakhapatnam - 530 003 AP. |

I Bete Chandra Sekhar, hereby declare that the particulars given above are true to the best of my Knowledge and belief

Visakhapatnam
Dt. 01/03/2018

Sd/-
BETE CHANDRA SEKHAR
Publisher

# విజయభాను సంపాదకీయం

## నిరంకుశ పోకడ

అవినీతి వ్యతిరేక ఉద్యమం పేరుతో పార్టీలో ప్రత్యుర్థులందరినీ అడ్డు తొలిగించుకున్న జిన్‌పింగ్ ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగంపై పట్టుబిగించటం ఆందోళన కలిగించేదే. వన్ రోడ్ వన్ బెల్ట్ పేరుతో వర్తక వాణిజ్యాలలో ఆధిపత్యానికి పావులు కదుపుతున్న చైనా, ఇప్పటికే ఆసియాలో ప్రాంతీయాధిపత్యం చలాయిస్తున్నది. నేటి ఆధునిక ప్రపంచంలో కమ్యూనిస్టు ప్రభుత్వాల పేర ఉనికిలో ఉన్న దేశాలన్నీ ఏక వ్యక్తి పాలనతో నియంతృత్వ వ్యవస్థలుగా మారాయి. ఈ తరుణంలో అతిపెద్ద ఆర్థిక, సైనిక శక్తి కలిగిన చైనా అదే బాటలో నడిస్తే ప్రపంచశాంతి సుస్థిరతలకు తీవ్ర విఘాతంగానే భావించాలి.చైనా కమ్యూనిస్టు పార్టీ (సీపీసీ) కేంద్ర కమిటీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఉన్న రెండు పర్యాయాల పరిమితిని తొలిగించాలని చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌కు సిఫారసు చేసింది. దీన్ని చైనా కమ్యూనిస్టు పార్టీ అధినేత జిన్‌పింగ్ చైనా పీపుల్స్ కాంగ్రెస్ (పార్లమెంటు)లో ఆమోదానికి పెట్టే అవకాశం ఉన్నది. కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులే పార్లమెంటు సభ్యులుగా కూడా ఉండే చైనాలో పరిణామాలు చూస్తే, సీపీసీ నిర్ణ యం ఆమోదం పొందడటం లాంఛనమేనని చెప్పుకోవచ్చు. ఇదే జరిగితే చైనా శాశ్వత అధ్యక్షుడిగా జి జిన్‌పింగ్ అధికారం చలాయించే అవకాశం ఏర్పడుతుంది. ఇటువంటి పరిణామాలేవో జరుగుతాయని గతేడాది అక్టోబర్‌లో వారం రోజులపాటు జరిగిన చైనా కమ్యూనిస్టు పార్టీ 19వ కాంగ్రెస్ మహాసభలనాడే అవగతమైంది. కేంద్రకమిటీ సభ్యులు, పొలిట్‌బ్యూరో సభ్యుల ఎంపికతో పాటు అన్నివిధాన నిర్ణయాలన్నీ జిన్‌పింగ్ కనుసన్నల్లోనే జరిగాయి. పార్టీ, ప్రభుత్వ యంత్రాంగమంతా జి అనుయాయులతోనే నిండిపోయింది. నవచైనా అభివృద్ధికి, సోషలిస్టు చైనా నిర్మాణానికి విశేష కృషి చేస్తున్న జిన్‌పింగ్ కృషిని శ్లాఘిస్తూ, ఆయన రచనల ను సీపీసీ రాజ్యాంగంలో పొందుపర్చాలన్న నిర్ణయం కూడా జరిగింది. ఇది జిన్‌పింగ్‌కు చైనా ప్రభుత్వంలోనూ, పార్టీపైనా ఉన్న ఆధిపత్యాన్ని తేటతెల్లం చేసింది. అయితే ఇది చైనా కమ్యూనిస్టు పార్టీని ప్రభావితం చేయటంతోనే ఆగదు. అధికారాలన్నీ ఒక వ్యక్తి గుప్పిట్లో చేరటం నియంతృత్వానికి పునాదులు పడ్డాయనటానికి నిదర్శనాలుగానే భావించాలి. చైనా చరిత్రలో నవ చైనా నిర్మాతగా ప్రఖ్యాతిగాంచిన మావో తర్వాత మరో వ్యక్తి రచనలు సీపీసీ రాజ్యాంగంలో చేరటం ఇదే మొదటిసారి. చైనా మీడియా, ప్రభుత్వ వర్గాలు ఏం చెప్పి నా, మావో సరసన ఆయన చేరటం జిన్‌పింగ్ త్యాగానికీ, చైనా అభివృద్ధికి ఆయన చేసిన కృషి కి దక్కిన గౌరవంగా భావించాల్సిన అవసరం లేదు. 1976లో మావో జెడాంగ్ మరణం తర్వా త చైనా కమ్యూనిస్టు పార్టీకి నేతృత్వం వహించిన నాయకులంతా క్రమక్రమంగా పార్టీలో, ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో స్వేచ్ఛా మార్కెట్ విధానాలను అనుసరిస్తూ వచ్చారు. డెంగ్ జియావో పింగ్ మొదలు జియాంగ్ జెమిన్, హు జింటావో కాలందాకా విదేశీ పెట్టుబడులకు ద్వారా లు తెరిచారు. అయితే ఆర్థిక రంగంలో మార్పులకు అనుగుణంగా రాజకీయరంగంలో స్వేచ్ఛను కల్పించలేదు. ఈ నేపథ్యంలోంచే చైనా విద్యార్థులు స్వేచ్ఛ కోసం తియాన్‌మిన్ స్క్వేర్‌లో మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ విద్యార్థుల ప్రదర్శనను చైనా పాలకులు తిరోగమన, విచ్ఛిన్న చర్యగా అభివర్ణిస్తూ యుద్ధట్యాంకులతో తొక్కించి విద్యార్థుల ను రక్తపుటేరుల్లో ముంచారు. యుద్ధట్యాంకుల కింద అనేకమంది ప్రదర్శనకారులు నలిగి ప్రాణా లు విడిచారు. ఇది ఆధునిక చరిత్రలో చైనా పాలకులు తలపెట్టిన ఘోర దమనకాండగా నిలిచిపోయింది. సరళీకృత ఆర్థికవిధానాలు అవలంబిస్తూ వస్తున్న చైనా పాలకులు, ఆర్థిక విధానాల ఫలితం గా అనివార్య వ్యక్తీకరణగా ముందుకు వచ్చిన విద్యార్థుల ఆకాంక్షలను తప్పుబట్టి, రక్తపుటేరుల్లో ముంచటం చైనా రాజకీయ వ్యవస్థ నిరంకుశ పోకడలకు అద్దం పడుతున్నది. .చైనా కమ్యూనిస్టు పార్టీ వ్యవహారాలపై నిష్ణాతురాలైన మార్గరెట్ లూయిస్ అనే న్యాయశాస్త్ర ప్రొఫెసర్ వెలిబుచ్చిన అభిప్రాయాలు గమనార్హ మైనవి. జిన్‌పింగ్ విధాన నిర్ణయాల్లో సీపీసీలోని అత్యున్నత నేతల భాగస్వామ్యాన్ని కూడా సహించనిస్థితిలో ఉన్నారు. ఆయన ప్రభుత్వంపై గుత్తాధిపత్యానికి ప్రయత్నిస్తు న్నాడని లూయిస్ పేర్కొన్నారు. అవినీతి వ్యతిరేక ఉద్యమం పేరుతో పార్టీలో ప్రత్యుర్థులందరినీ అడ్డు తొలిగించుకున్న జిన్‌పింగ్ ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగంపై పట్టుబిగించటం ఆందోళన కలిగించేదే. వన్ రోడ్ వన్ బెల్ట్ పేరుతో వర్తక వాణిజ్యాలలో ఆధిపత్యానికి పావులు కదుపుతున్న చైనా, ఇప్పటికే ఆసియాలో ప్రాంతీయా ధిపత్యం చలాయిస్తున్నది. నేటి ఆధునిక ప్రపంచంలో కమ్యూనిస్టు ప్రభుత్వాల పేర ఉనికిలో ఉన్న దేశాలన్నీ ఏక వ్యక్తి పాలనతో నియంతృత్వ వ్యవస్థలుగా మారాయి. ఈ తరుణంలో అతిపెద్ద ఆర్థిక, సైనిక శక్తి కలిగిన చైనా అదే బాటలో నడిస్తే ప్రపంచశాంతి సుస్థిరతలకు తీవ్ర విఘాతంగానే భావించాలి.

## సర్వతోముఖాభివృద్ధికి ఉపాధిహామీ దోహదం

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ బి.రామాంజనేయులు



విజయనగరం : గ్రామీణ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ బి.రామాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో పార్వతీపురం, విజయనగరం డివిజన్లలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ అనుసంధానంతో చేపట్టిన పనుల పురోగతిపై పంచాయతీరాజ్, డిఆర్‌డిఎ, గ్రామీణ నీటి స రఫరా విభాగం, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ, ఐసిడిఎస్ అధికారులు, సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. ఒకప్పుడు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాను ఓడిఎఫ్ విషయంలో చిన్నచూపు చూసేవారని నేడు విజయనగరం జిల్లా ఓడిఎఫ్‌లే దేశవ్యాప్తంగా ఖ్యాతి సంపాదించిందని చెప్పారు. కుటుంబ వికాసం, సమాజ వికాసం అనే 25 అంశాలపై ప్రజలకు భద్రత కల్పించే అంశాలుగా ఏడు మిషన్లు, 5 గ్రిడ్లు, 5 కాంపైన్లతో అనుసంధానించి గత మూడున్నేళ్లలో గ్రామం ఒక యూనిట్‌గా తీసుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ పని కల్పించాలని కోరిన వారందరికీ ఉపాధి పనులు కల్పించడమే మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ లక్ష్యమని చెప్పారు. పనులు కల్పిస్తే వలసలు నివారించవచ్చన్నారు. దీంతో సిసి రోడ్లు, అంగన్వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాలు, మండల సమాఖ్య భవనాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఓడిఎఫ్‌లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టి ఓడిఎఫ్ ప్లస్ వెళుతున్నామన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ ఖర్చు చేయవలసిన అవసరం ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో డబ్ల్యూబిఎం రోడ్లు, 340 కిమీ సిసి రోడ్లు, నియోజకవర్గం కేంద్రాల్లో భూగర్భ మురికి కాలువలు నిర్మాణాలు చేపడతామన్నారు. జిల్లాలో 1130 మి.మీ.వర్షపాతం ఉందన్నారు. భూగర్భ జలాలు ఉన్నాయని చెప్పారు. 18 శాతం మాత్రమే భూగర్భ జలాలను వినియోగిస్తున్నారని అన్నారు. ఎన్‌టిఆర్ జల సిరిలో ముఖ్యమంత్రి తొమ్మిదివేల బోర్‌వెల్స్ మంజూరు చేసారని వెల్లడించారు. ఫారంపాండ్స్, చెక్‌డ్యాంల ద్వారా జల సంరక్షణ చేయాలని సూచించారు. జిల్లాకు 2.99 కోట్ల మందికి పనులు కల్పించడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. మార్చి నెలాఖరు నాటికి లక్ష్యాలను సాధిస్తామని అన్నారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డా.లక్ష్మీశ మాట్లాడుతూ గిరిజన ప్రాంతానికి ఉపాధిహామీ పథకంలో రూ.219 కోట్లుతో 450 రోడ్లు మంజూరు చేసామన్నారు. గిరిజన సర్పంచ్‌ల సమస్యలపై చర్చించాలని కమిషనర్‌ను కోరారు. ప్రతి మండలంలో పదివేల మంది కూలీలు పని చేయాలనేది లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ఆర్‌ఓఎఫ్‌ఆర్ గ్రామాల మాదిరిగా గిరిజన ప్రాంతాల్లో 150 పనిదినాలు కల్పించాలనే డిమాండ్ ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, డ్వామా పిడి బి.రాజగోపాలరావు, డిఆర్‌డిఎ ఎపిడి సుబ్బారావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్‌ఇ వి.వి.రమణమూర్తి, పంచాయతీరాజ్ ఎస్‌ఇ మోహనమురళి, పార్వతీపురం, విజయనగరం డివిజన్ల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## 'దిశ'పై నేడు కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు సమీక్ష

హాజరు కానున్న ఎం.పి.లు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు

విజయనగరం : కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులతో జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ కేంద్ర పథకాల అమలు తీరును పరిశీలించి, పర్యవేక్షించేందుకు ఏర్పాటైన జిల్లా స్థాయి అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరగనుంది. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి పి.అశోక్ గజపతిరాజు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ సమావేశంలో జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్, జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల చైర్‌పర్సన్‌లు, ఆయా కేంద్ర పథకాలు అమలుచేసే జిల్లా అధికారులు పాల్గొంటున్నారని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.వి.సుబ్బారావు ప్రకటనలో తెలిపారు.

## ధర్నాతో కళ్ళు తెరిపించండి

వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ



సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం: రాష్ట్రానికి ప్రత్యేకహోదాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసానికి రాష్ట్రప్రజల తరపున వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కేంద్రంలోని కలక్టరు కార్యాలయం ఎదుట గురువారం నిర్వహిస్తున్న మహాధర్నా విజయవంతం చేయాలని జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు.బుధవారము స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశములో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రత్యేకహోదా కొత్త పల్లవి అందుకుంటూ భిన్న ప్రకటనలు చేస్తున్నారని శ్రీనివాసరావు విమర్శించారు. కేంద్రంపై ఒత్తిడి తేకుండా రాష్ట్రంలో మాత్రం కప్పదాటు ప్రకటనలు చేస్తూ, ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలను మోసం చేస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగే విధంగా వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి సలహాతో రాష్ట్ర సీనియరు పార్టీనేత బొత్స సత్యనారాయణ సూచన మేరకు గురువారం నిర్వహించు ధర్నా ద్వారా రెండ ప్రభుత్వాలకు కనువిప్పు కలిగిస్తామని ఆయన హెచ్చరించారు.బి.జె.పి, టిడిపి మినహా మిగతా రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాలు ఈ మహా ధర్నాలో పాల్గొంటున్నాయని శ్రీనివాసరావు తెలిపారు. గత మూడురోజులుగా విశాఖలో జరిగిన రాష్ట్రానికి పెట్టుబడుల సదస్సులోను, గతంలో జరిగిన సదస్సుల ద్వారా రాష్ట్రానికి సుమారు 10లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని ప్రకటనలిస్తున్న ముఖ్యమంత్రి, ఉత్తరాంధ్ర జిల్లాలో నెలకొల్పిన పరిశ్రమలెన్నో చెబితే బాగుంటుందని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో పార్మా, జ్యూట్, ఫెర్రోఅల్లాయిస్ పరిశ్రమలు ప్రధానమైనవని, ఇందులో ఒక్క పరిశ్రమయైనా ఈ రెండు జిల్లాలో నెలకొల్పారా అని ఆయన ప్రశ్నించారు.జిల్లాలో ప్రజాప్రతినిధులకు, దీపముండగానే ఇల్లు చక్క బెట్టుకుంటున్నారని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. మంత్రులు ప్రజాప్రతినిధులు ఎప్పుడైనా అధికారులతో అభివృద్ధి గూర్చి సమీక్షలు నిర్వహించారా అని ఆయన ప్రశ్నించారు.సమావేశంలో డిసిసిబి ఉపాధ్యక్షులు చనమల్ల వెంకటరమణ, మార్క్‌ఫెడ్ డైరెక్టరు కె.వి.సూర్య నారాయణరాజు, జిల్లానాయకులు పిళ్ళా విజయకుమార్, అంబళ్ల శ్రీరాములునాయుడు, ఎమ్.ఎల్.ఎన్. రాజు, డోల మన్మథకుమార్, పతివాడ సత్యనారాయణలు పాల్గొన్నారు.

## కవి సమయం

### గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్లు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గృహంలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన
శ్రీ స్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: శుద్ధ చతుర్ధశి ఉ.8.26; మఖ రా.12.01; రా.వ.12.37ల 2.08.

గురువారం 01-03-2018

a **మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

b **వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయు నపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది.

c **మిధునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

d **కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

e **సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

f **కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

g **తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

h **వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగుతాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.


i **ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్దుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.

j **మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

k **కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగుతున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూలమవుతాయి.

L **మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభావం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# సాయిబాబా చిన్న కథలు



### నిజమైన స్నేహితుడెవరు?

ఆ ఇరువురి మధ్య వుండే ప్రగాఢమైన మైత్రిని అనుబంధాన్ని ప్రశంసించాడు. పితియన్‌ను క్షమించమే గాక, వారిరువురిని తన కొలువులో చేర్చుకున్నాడు. మైత్రి అంటే ఇటువంటి మైత్రి వుండాలి. మిత్రులు దేహాలు వేరైనా ప్రాణాలు ఒక్కటి అని గుర్తించి వర్తించాలి.

### క్షమాగుణము

ఒక దేశపు రాజు తాను కాలినడకతో కొంత దూరం నడవవలసినప్పుడు తన కాలికి ముళ్లు గుచ్చుకుని బాధపెట్టడం గమనించి, ఆ బాధ నివారణకు ఒక ఉపాయం ఆలోచించాడు. తన పరివారములో కొందరితో "మీరు మన రాజ్యపు వీధులు మరియింక మిగతా మార్గములలో వుండే ముళ్ళనంతా ఏరిపార వేయండి" అని ఆజ్ఞాపించాడు. ఆ ఆజ్ఞను విన్న అతని మంత్రి రాజుయొక్క అజ్ఞానానికి విచారిస్తూ, కొంత సేపయిన తరువాత రాజుతో "రాజా! ఈ విధంగా ముళ్ళను ఏరిపారవేయడానికి ఎంతమందిని పంపుతున్నామో అందమందికీ ఏదో కొంత వేతనమివ్వాలి కదా. ఈ విధంగా ఏరిపార వేస్తే ముళ్లు లేకుండా పోవు. అవి ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ మొలుస్తుంటాయి ఇది అంతులేని శ్రమ అవుతుంది" అన్నాడు. "అయితే ఏమి చెయ్యాలి?" అని ప్రశ్నించాడు రాజు. "రాజా! మీరు ఒక జత చెప్పులను కుట్టించుకోండి. అవి మీ పాదములను ముళ్ల బారినుండి రక్షిస్తాయి." అన్నాడు. ఈ కథయొక్క అంతరార్థాన్ని స్వామి ఈ విధంగా వివరించారు. చెప్పులు ఏ విధంగా ఒక వ్యక్తి పాదములను ముళ్లు గ్రుచ్చుకోకుండా రక్షిస్తాయో, అటులనే ప్రేమతో నిండిన హృదయము, ఒక వ్యక్తికి తగిలే నింది నిష్ఠూరములతో కూడిన కఠినోక్తులను తట్టుకునే శక్తిని ప్రసాదిస్తుంది. అదే క్షమాగుణము.

### దేశాభిమానం

సుభాష్ చంద్రబోస్ కలకత్తా యూనివర్శిటీలో చదువుకున్నాడు. ఒక రోజు ఒక ఆంగ్ల అధ్యాపకుడు భారత దేశాన్ని, భారతీయులను గురించి హేళనగా అలక్ష్యంగా మాట్లాడాడు. సుభాష్ తన మాతృ దేశ దూషణమును వినలేక పోయాడు. అతడు దేశాభిమాని. కొంతసేపే ఓర్చుకున్నాడు. ఇక ఉండలేక డెస్క్ మీదుగా ఎగిరి ఆ లెక్చరర్ తలను పట్టుకుని తన చెప్పుతో బాగా కొట్టాడు. "దేనినైనా నేను సహిస్తాను. నా మాతృ దేశాన్ని దూషించడం నేను సహించలేను. నన్ను ఏ విధంగా శిక్షించినా సరే నా దేశమును అవమాన పరిచిన వానికి బుద్ధి చెప్పి తీరవలసిందే" అన్నాడు . విద్యార్థులందరూ ఏమీ చెయ్యలేకపోయారు. లెక్చరర్ "హెల్ప్ మీ.. హెల్ప్ మీ.." అని అరిచాడు. ఎవ్వరూ సహాయము చెయ్యలేదు.ఈ వార్త యూనివర్శిటీ అధికారులకు తెలిసింది. ఎమర్జెన్సీ మీటింగ్ పెట్టుకుని 5 సంవత్సరాల వరకు సుభాష్ కలకత్తా యూనివర్శిటీలో చదవడానికి వీల్లేదని తీర్మానం చేశారు. సుభాష్ ఈ చర్యను లెక్క చేయలేదు. చదువును దేశం కోసం త్యాగం చేశాడు. ...సశేషం

## సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# వినియోగదారుల చైతన్యానికి బడ్జెట్ ఇవ్వండి



వినియోగదారుల మండలి సమావేశంలో లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ

విజయనగరం: వినియోగదారుల చైతన్యానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని జిల్లా పౌరవేదిక అధ్యక్షులు, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేశారు. స్థానిక వినియోగదారుల మండలిలో పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, విజయనగరం, బొండపల్లి మండలాల వినియోగదారుల మండలి సభ్యులతో ప్రత్యేక సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. వినియోగ దారులు అన్ని విధాలా మోసపోతున్నారని, వారి సంక్షేమం చేపట్టడంలో ప్రభుత్వ ఉదాసీనత వహిస్తున్నాదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 15వ తేదీన జరగనున్న ప్రపంచ వినియోగదారుల దినోత్స వానికి అవగాహన కల్పించే విధంగా విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. సమావేశానంతరం నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది.

**నూతన కార్యవర్గం:** జిల్లా సమాఖ్య గౌరవ అధ్యక్షులుగా భీశెట్టి బాబ్జీ, అధ్యక్షులుగా టి.ఎస్.ఎన్.మూర్తి, టి.నాగమణి, ఉపాధ్యక్షులుగా ఎం.నరిసింగరావు, జల్లెల సీతారం, ప్రధాన కార్యదర్శిగా కె.వి.శంకర్రావు, కోశాధికారిగా ఎం.రామకృష్ణలను ఎన్నుకున్నారు.

కార్యవర్గ సభ్యులుగా గున్నయ్యగుప్తా, బి.రాధ, సువ్వాడ రమణ, జి.గుప్తేశ్వరరావు, టి.ధనుంజయరావు, రవ్వల ఊర్మిళ, విక్రం సుదర్శనరావు, టి.ధనుంజయరావు, దాసరి సురేష్, టి.చిన ముత్యాలు, క్రొవ్విడి సన్యాసిరావు, గొర్లె ధనంజయరావు, గిడుతూరి పైడితల్లి ఎన్నుకున్నారు.

# ప్రత్యేక హోదా సాధనే ధ్యేయంగా మరిన్ని ప్రజా ఉద్యమాలు

**- చోడవరం నియోజకవర్గ వైసీపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ**

**- వంద రోజులు పూర్తి చేసుకున్న వైసీపి సంకల్పయాత్ర**

చోడవరం : ప్రత్యేక హోదా సాధనే ధ్యేయంగా మరిన్ని ప్రజా ఉద్యమాలు చేయనున్నట్లు చోడవరం నియోజకవర్గ వైసీపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలియజేసారు. వైసీపి అధ్యక్షుడు వై.ఎస్.జగన్ తలపెట్టిన ప్రజా సంకల్ప యాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం పట్టణంలోని స్వయం భూ విఘ్నేశ్వరాలయంలో ధర్మశ్రీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తూ 500 మంది వైసీపి కార్యకర్తలతో మార్చి ఒకటిన జిల్లా కలెక్టరు కార్యాలయాన్ని ముట్టడి చేస్తామన్నారు. ప్రత్యేకహోదా ఎందుకు అని ప్రశ్నిస్తున్న సి.ఎం. చంద్రబాబునాయుడు తెలుగు ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని తెలిపారు. రాజకీయ లబ్ది కోసం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను దాటవేస్తున్న బిజెపి, టిడిపిలు ప్రత్యేక హోదాను మరిపిస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని, దీన్ని ఎంత మాత్రం సహించేది లేదని స్పష్టం చేసారు. ప్రత్యేక హోదా



నినాదంతో రాజకీయాలకతీతంగా మార్చి5న ఢిల్లీలో మహాధర్నా అనంతరం పార్లమెంటులో వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసీపి పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శ్రీకాంత్, పల్లా నర్సింగరావు, మాజీ జెడ్పీటిసి బొడ్డేడ సూర్యనారాయణ, ఓరుగంటి నెహ్రూ, బొడ్డు శ్రీరామ్మూర్తి, వెన్నెల సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి తోడ్పాటునిస్తున్న సి.ఎం.కు కృతజ్ఞతాభినందనలు

**- బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ జిల్లా ఆర్గనైజర్ కె.నర్సింహమూర్తి**

చోడవరం : రాష్ట్రంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి కార్పోరేషన్ ఏర్పాటు చేసి, 'బ్రాహ్మణ హితైహి'గా వివిధ పథకాలతో సామాజిక ఆర్థిక ఆసరా కల్పిస్తున్న సి.ఎం. చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతాభినందనలు తెలియజేసేందుకు మార్చి 3న పట్టణంలోని గౌరీశ్వరాలయం వద్ద బహిరంగ సమావేశం ఏర్పాటు చేసినట్లు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ జిల్లా ఆర్గనైజర్ కొమ్మనమంచి నర్సింహమూర్తి బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలియజేసారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతోబాటు జిల్లా మంత్రులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ఏ.పి.బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనంద సూర్య కూడా వస్తారని తెలియజేసారు. ఇప్పటివరకు సుమారు 215 కోట్ల రూపాయిలతో పేద విద్యార్థులకు భారతీ స్కీంలో ఉపకారవేతనాలు, కశ్యప, అహల్య ఫించన్లు మరియు పలు ఉపాధి పథకములను అందజేస్తున్న సి.ఎం.కు బ్రాహ్మణులు రుణపడి ఉంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయులు గుంటూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు అభినందన

రోలుగుంట: విశాఖలో ఇటీవల నిర్వహించిన జిల్లా, రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక పోటీలలో ప్రదర్శించిన నమూనా జాతీయ స్థాయికి ఎంపికైన సత్యనారాయణస్వామిలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.నర్సింహారావు అభినందించారు. తమ పాఠశాల నుంచి జాతీయ స్థాయి వైజ్ఞానిక పోటీలకు ఎంపికవడం ఆనందదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు సత్యదేవ్ సహకారంతో విద్యార్థి రూపొందించిన తక్కువ ఖర్చుతో ఇంటికి చల్లధనం అనే నమూనాను జాతీయ స్థాయికి ఎంపికైంది.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షులు

రావికమతం: ఇంటర్‌పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. రావికమతం మండలంలో కొత్తకోట జూనియర్ కళాశాలల్లో పరీక్షలు జరిగాయి. కొత్తకోట జికెకాలేజ్, మరుపాక మోడల్ పాఠశాల విద్యార్థులు రోలుగుంట జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సరంకు చెందిన 975 మంది పరీక్షలకు వచ్చినట్లు డిఒ కుసుమావతి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, దీని వల్ల ఎటువంటి మాస్ కాఫీయింగ్ జరగకుండా జరగకుండా చర్యలు చేపట్టామన్నారు.

# రేపు చలో విజయవాడ

రోలుగుంట: మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 1వ తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2010 నుంచి వర్కర్లకు రూ.1000 వేతనం ఇస్తున్నారని దాన్ని రూ.5వేలకు పెంచాలని, పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీలు రూ.10 చేయాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. పతకాన్ని, ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలి, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పథకం అమలుకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. హైస్కూల్‌లో పని చేస్తున్న వారికి వేతనం ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు.

## దళిత వాడల అభివృద్ధికే దళిత తేజం

నర్సీపట్నం: దళిత వాడల అభివృద్ధికే దళిత తేజం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 10, 11 వార్డులో దళిత వాడలో దళిత తేజం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వాడల్లో అన్ని రకాల అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కాబట్టి ఆయా దళిత వాడల ప్రజాప్రతినిధులు సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో దళిత వాడలు మరింత అభివృద్ధికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రెడ్డి అప్పలనాయుడు, నర్సీపట్నం మున్సిపాలిటీ ఎస్సీసెల్ అధ్యక్షులు మామిడి శ్రీను, ప్రధాన కార్యదర్శి కాళ్ల లోవ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తేదీ నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి ప్రత్యేకాధికారి పార్వతమ్మ

కొయ్యూరు: మరుగుదొడ్ల నిర్మాణాలను మార్చి పది నాటికి పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ ఆదేశించారు. పునాదులు నిర్మించిన వారంతా వెంటనే వాటిని పూర్తి చేసేందుకు పనులు చేపట్టాలని చెప్పారు. ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేకాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలా మందికి బేస్‌మెంట్ నిధులు రూ.6వేల చొప్పున వారి ఖాతాల్లో వేశారన్నారు. అలాంటి వారంతా వెంటనే పనులను చేపట్టి మార్చి పది నాటికి పూర్తి చేయాలని తెలిపారు. ఎరువు పనులు చేపట్టకపోయినా సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని తెలిపారు. పంచాయతీ ప్రత్యేకాధికారులు విధిగా పంచాయతీల్లో తిరిగి నిర్మాణాలను పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ ఇమ్మానుయేల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వతేజ, ఏటిబ్ల్యూఒ శ్రీనివాస్, ఈఒపిఆర్‌డి వరలక్ష్మి, ఏపివో కొండబాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్సుడే

నర్సీపట్నం: ఘనంగా పలు పాఠశాలల్లో జాతీయ సైన్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. పెదబడ్డేపల్లి హైస్కూల్‌లో సైన్సు ఉపాధ్యాయులు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ తమరాన అప్పలనాయుడు, హెచ్‌ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. చైతన్య పాఠశాలలో ఘనంగా కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ మూర్తి ఏర్పాటు చేశారు.

# రైతులకు నిరీక్షణ... విమానానికి సంరక్షణ







కలక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్నభీశెట్టిబాబ్జీ

విజయనగరం:మా భూములు మాకు ఇవ్వండి.. కావాలంటే ఇచ్చాం ఇప్పుడు అక్కరలేదన్నారు. సరే! మా భూములు తిరిగి ఇస్తే సాగు చేసుకుంటాం..మా కుటుంబాలను సాకుకుంటాం. ఇదీ భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల గోడు. ఎంత భూమి కావాలో అంచనాలు లేకుండా దొరికిందే చాలు అన్నట్టు రెవిన్యూ యంత్రాంగం పరుగులు పెట్టించింది. సరే! కావలసింది వచ్చాకా, మిగులుభూమి ఎందుకు? ఈ ప్రశ్న మంత్రు లకురాదూ...ఎమ్మెల్యేలకు రాదూ. బాధితులదే కదా! బాధంగా... ఈ విషయమై లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ జిల్లా కలక్టర్‌కు పరిస్థిని వివరించారు. ముందు 5వేల 311 ఎకరాలు కావాలన్నారు. సరే! రైతుల నుంచి సేవరించారు. కావలసింది 3వేల 500 ఎకరాలు తీసుకోండి. మిగిలిన భూమినిరైతులకు ఢీ నోటిఫై చేసి ఇవ్వండి. వారూ ఇబ్బందుల్లో ఉన్నారు.

వారి అవసరాలు వారికి ఉంటాయని తెలిపారు. క్రమ, విక్రయాలు జరగకా ఎన్నో బాధలు పడుతున్నారని వివరిస్తూ వినతి పత్రం ఇచ్చారు.

# హాల్‌టిక్కెట్ ఇవ్వడంలో జాప్యం చేసిన కాలేజీ యాజమాన్యం

**- సకాలంలో పరీక్షకు హాజరు కాలేకపోయిన ఇంటర్ విద్యార్థి..**

చోడవరం : ఇంటర్ హాల్‌టిక్కెట్ ఇవ్వడంలో జాప్యం చేసిన స్థానిక విద్యార్థి కాలేజీ యాజమాన్యం ఆగడాలతో బుధవారం జరిగిన మొదటిసంవత్సరం పరీక్షకు నంబారు మధు అనే విద్యార్థి సకాలంలో హాజరుకాలేకపోయాడు. ఫీజులు చెల్లించలేదనే నెపంతో విద్యార్థుల జీవితాలతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు చెలగాటమాడుతున్నాయిని విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. మండలంలోని వెంకన్నపాలెం గ్రామానికి చెందిన నంబారు మధు లక్ష్మీపురం రోడ్డులో గల విద్యార్థి ప్రైవేటు కాలేజీలో చదువుతున్నాడు. ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులపై తీవ్రంగా ఒత్తిడి చేస్తూ, హాల్‌టిక్కెట్ ఇవ్వడంలో ఆలస్యం చేసారని మధు విలేఖరుల ముందు తన గోడు వెళ్లబోసుకున్నాడు. దీనిపై వివరణ ఇచ్చేందుకు సంబంధిత కళాశాల యాజమాన్యం వారు ముఖం చాటేస్తున్నారు.

# గ్రూపు-2 ఫలితాల్లో ఆణిముత్యం షాలిని



కొయ్యూరు: మండలంలో రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన డి.షామిలి గ్రూపు-2లో అణిముత్యంగా మారింది. దాసారి జేసుదాసు(చిన్న), నిర్మలకుమారి తల్లిదండ్రులు, ఇటీవల 2017 గ్రూపు-2 ఫలితాల్లో విజయం సాధించి ఏసిటిఒ అసిస్టెంట్ ట్యాక్స్ కమర్షియల్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించింది. 1 నుండి 5 వరకు రేవళ్లు ఎయిడెడ్ పాఠశాలలో చదివింది. 6, 7 వరకు కొయ్యూరు ప్రభుత్వ హైస్కూల్, 8, 9, 10 తరగతి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు సెంట్ థెరిస్సాలో పూర్తి చేసింది. ఇంటర్ తణుకు శశికాలేజ్, ఇంజనీరింగ్ భీమవరంలో పూర్తి చేసి గ్రూపు-1, 2 పరీక్షలు రాసింది. గ్రూపూ2లో ఆమెకు ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా తల్లి నిర్మల మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉద్యోగం సంపాదించినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరింది. షామిలికి ఏసిజెఒ ఉద్యోగం రావడంతో ఆమె స్నేహితులు, చుట్టుపక్కల వారు అభినందనలు తెలియజేశారు.

**పత్రికా ప్రకటన**

యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా,

నా క్లయింటు అయిన తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామం డోరు నెం.4-56/4సి శ్రీనివాసనగర్ కాపురస్తులు కోరా (లేటు) సూరిబాబు గారి కుమారుడు కోరా అరుణ్ సత్యమూర్తి నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియచేయునది ఏమనగా,

నా క్లయింటు విశాఖపట్నం మండలం మధురవాడ కాపురస్తులు కోమలి కామేశ్వరశాస్త్రి, చెన్నై పట్టణం సాలిగ్రామం కాపురస్తులు గొడవర్తి రాజకుమారి గార్ల తరపున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డరు అయినటువంటి కాకినాడ మండలం రమణయ్యపేట గ్రామం ఐశ్వర్యనగర్ డోరు నెం.2-513/3రు యింటి కాపురస్తులు దొడ్డిపట్ల (లేటు) శేషారావు గారి కుమారుడు దొడ్డిపట్ల వీర వెంకట సత్యనారాయణగారి వల్ల యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి అనగా వాకలపూడి గ్రామం తాలూకు స.నెం.77/2రు దాఖలా భూమిని వాకలపూడి గ్రామ పంచాయితి వారిచే యల్.పి.నెం. 1/85రు ది.21-1-1995/పి.ఆర్. నెం.62రు, ది. 31-1-1985/ఏకప్రతిగా గల చ॥గ॥ 207.77లు ఖాళీ నివేశన స్థలములో దక్షిణ వైపు చ॥గ॥ 42.5లు నివేశన స్థలంను క్రియం పొందుటకు నిర్ణయించుకునియున్నారు. సదరు జనరల్ పవరాఫ్ అటార్నీ ద.నెం. 5748/2015రుగా సర్పవరం సబురిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రీ అయివున్నది. కనుక యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా సదరు ఆస్తి రిజిస్ట్రేషను అయ్యే నిమిత్తం ఎవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల యింతటి నుంచి 10 రోజుల లోపుగా లిఖితపూర్వకముగా పై చిరునామాకు తెలియపర్చవలెనని, గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు నా క్లయింటును ఎంతమాత్రము బైండు చేయజాలవు. కనుక సదరు ఆస్తిని నా క్లయింటు రిజిస్ట్రేషను చేయించుకుని స్వాధీనము పొందగలరని యిందు మూలముగా తెలియచేయడమయినది.

**షెడ్యూలు**

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ప్రస్తుతం సర్పవరం సబు రిజిస్ట్రారులో చేరిన పూర్వం వాకలపూడి గ్రామం ప్రస్తుతం వలసపాకల గ్రామం తాలూకు స.నెం.77/2రు పార్టు దాఖలా జిరాయితీ మెరక భూమిని యిండ్ల స్థలముగా విభజింపబడినువంటిని వాకలపూడి గ్రామ పంచాయతి వారిచే యల్.పి.నెం. 1/85రు ది.21-1-1985రు/ పి.ఆర్.నెం.62రు, ది.31-01-1985/ తాలూకు ఏకప్రతిగా గల 207.77లు నివేశన స్థలంలో దక్షిణం వైపు చ॥గ॥ 42.5లు ఖాళీ నివేశన స్థలంకు హద్దులు, వివరం.

**తూర్పు : 15 వెనక ఇంటివారికి దారి.**
**పడమర : 15 ఇతరుల స్థలం.**
**ఉత్తరం : 25 1/2 లేఅవుట్ ప్లాన్ : 38**
**దక్షిణం : 25 1/2 అ॥గుల రోడ్డు**

**YANAMALA RAMAM**
**Cell : 9848442583**
**D.V.S.SRILAKSHMI**
**Cell : 9912562461**
**Advocates, Kakinada**

# ఏమండీ! పి.వి.జి విగ్రహం పెట్టండీ!

విజయనగరం: రైతు బంధువు, విద్యావేత్త, విద్యాదాత, ప్రజాస్వామ్య విలువలకు, సంస్కరణలకు ముందుండి జిల్లా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లో తనదైన ముద్రవేసుకున్న దివంగత నేత పి.వి.జి.విగ్రహాన్నికలక్టరేట్ ఆవరణలో ఆవిష్కరించమని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ జిల్లా కలక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. మే 1 వతేదీన పి.వి.జిరాజు 95వ జయంతి సంర్భంగా విగ్ర ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన సూచించారు. మరి దీనికి జిల్లా ప్రజలకు కూడా ఆమోదం తెలుపుతారు.

# ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు శంకుస్థాపన

నర్సీపట్నం: పేదలకు పక్కా ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. బుధవారం నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణాల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ హయాంలో పేదలకు పక్కా ఇళ్లను అందజేస్తుందన్నారు. త్వరితగతిన ఈ నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు సుకల అప్పలనాయుడు, తెలుగు యువత నల్లబెల్లి తాతాజీ పాల్గొన్నారు.

# జిల్లేడిపూడిలో ఇళ్లకు శంకుస్థాపన

నాతవరం: నాతవరం మండలం జిల్లేడిపూడి గ్రామంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం ప్రతీ పేదవాడికి ఇళ్లు ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొరుప్రోలు నూకరాజు, లాలం నానిబాబు, ప్రజలు పాల్గొన్నారు.

**ఆహ్లాదకర వాతావరణంలో తెలుగుతేజం**
**దళితుల అభివృద్ధికి పూర్తి మద్దతు: ఎంపిపి**

నర్సీపట్నం: ఆహ్లాదకర వాతావరణంలో దళిత తేజం కార్యక్రమం గురందొరపాలెం గ్రామంలో జరిగింది. టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల గూర్చి అవగాహన కల్పించారు. కమ్యూనిటీ హాలు మంజూరు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ సాధికార మిత్ర, చంద్రన్న బీమా, ఎస్సీ కార్పొరేషన్, చంద్రన్న పెళ్లి కానుక ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాయి శివలక్ష్మికుమారి, జన్మభూమి కమిటీ అధ్యక్షులు రాయి పెదబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోడి జ్యోతి, స్థానిక దళిత నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ప్రీ
సెంట్రల్ ఏసి
హోటల్ అరిటాకు ఏన వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హోస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

DISTANCE EDUCATION
B.a, B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

**నోటీసు (I.A. Notice)**

**మహారాజశ్రీ Principal Junior Civil Judge, Yelamanchili వారి కోర్టులో**

**I.A. 79/2017 IN O.S.257/2006**

**Karredla Bullemma** ...పిటిషనరు/వాది

**Gorle Adinarayanamma @ Ammanamma** ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

**To**
**కొలగాని మహాలక్ష్మమ్మ**
**W/o. తలుపు లోవరత్నం**
**మార్టూరు గ్రామము,**
**అనకాపల్లి మండలం, విశాఖ జిల్లా.**

పై నంబరు పిటిషను పరిహారం కోరుచు పిటిషను దాఖలు చేసినందున యిందువిషయమై నీకు ఆక్షేపణలున్న యెడల **2018 సం॥ 3వ నెల 5వతేదీ ఉదయం 10 గంటలకు** ఖుద్దునకు గాని, వకీలు ద్వారా గానీ ఈ కోర్టులో హాజరయి కోర్టువారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

(By Order)
**CH.Rama Krishna**
**Advocate for Petitioner**
**Anakapalli**
**Cell: 9440332959**

# చిత్రభాను

# తెలుగు పలుకుల తారామణులు!

సమకాలీన తెలుగు చిత్రసీమలో పరభాషా కథానాయికలదే ఆధిపత్యం . తెలుగుతో ఏమాత్రం పరిచయం లేకపోయినా అరువు గొంతులతో డబ్బింగ్ చెప్పిస్తూ పరిశ్రమలో రాణిస్తున్నారు. స్వీయగళంతో తెలుగులో స్టార్‌లుగా నిలిచిన పరభాషా నాయికలు అరుదనేచెప్పాలి. అయితే ఈ ధోరణిలో క్రమంగా మార్పు వస్తున్నది. తమిళం, మలయాళీ, హిందీ.. ఇలా ఇతర భాషల నుంచి తెలుగులో అరంగేట్రం చేస్తున్న చాలా మంది కథానాయికలు తొలి సినిమాతోనే తెలుగులో అనర్గళంగా మాట్లాడుతున్నారు. భాషపై పట్టు సాధించడమే కాకుండా తమ పాత్రలకు సొంతంగా డబ్బింగ్ చెప్పుకుంటూ ప్రతిభను చాటుకుంటున్నారు. సినీ పరిశ్రమలో తెలుగు కథానాయికలు లేరనే లోటును మరిపిస్తున్నారు.



సినిమా ప్రచార కార్యక్రమాల్లో, వివిధ వేడుకల్లో అందరికి నమస్కారం అంటూ తమ ప్రసంగాన్ని మొదలుపెడుతుంటారు మన కథానాయికలు. ఆ తర్వాత యథావిధిగా ఇంగ్లీష్‌లో ప్రసంగాన్ని కొనసాగిస్తారు. పరభాషా నాయికలందరిదీ ఇదే తీరు. తెలుగు చిత్రసీమలో తెలుగు కథానాయికలు లేకపోవడం, ఇతర భాషల నుంచి వచ్చిన వారు తెలుగులో నేర్చుకోవడానికి ఆసక్తిని చూపించకపోవడంతో దర్శకనిర్మాతలు సినిమాలో వారి పాత్రల కోసం డబ్బింగ్ కళాకారులను ఆశ్రయిస్తుంటారు. ప్రస్తుతం ఆ పరిస్థితిలో మార్పు వస్తున్నది. నవతరం తారలంతా తెలుగులో ప్రావీణ్యాన్ని సంపాదించడమే కాకుండా సొంత గళాన్ని వినిపించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. కొత్త తారల జోరుతో సీనియర్ కథానాయికల ఆలోచన ధోరణిలో మార్పు మొదలైంది. తెలుగుపై పట్టు సాధించేందుకు సదరు నాయికలు ప్రయత్నాలు మొదలుపెడుతున్నారు.

**తొలి సినిమా నుంచే..**

త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందిన అ ఆ సినిమాతో తెలుగు చిత్రసీమలో తొలి అడుగు వేసింది అనుపమ పరమేశ్వరన్. సహజ అభినయం, చక్కటి రూపలావణ్యంతో పాటు తన పాత్రకు తానే తెలుగులో సొంతంగా డబ్బింగ్ చెప్పుకొని ప్రేక్షకుల హృదయాల్ని దోచేసింది. మలయాళీ కావడంతో తొలి సినిమా సమయంలో తెలుగు పదాలను స్పష్టంగా పలకడంలో కొంత తడబడినప్పటికీ.. ఆమె ఒక్కో సినిమాతో భాషపై పట్టు పెంచుకుంది. ప్రస్తుతం తెలుగులో అలవోకగా మాట్లాడుతున్నది. ప్రేమమ్, శతమానంభవతి, ఉన్నది ఒకటే జిందగీ ఇలా ప్రతి సినిమాలో తన సొగసైన మాటలతో అభిమానుల్ని మంత్రముగ్ధులను చేసింది. తొలుత తెలుగు నేర్చుకోవడం కష్టమనిపించినా క్రమంగా అంతా సర్దుకుంది.



తొలి సినిమా సమయంలో తెరమీద నా సంభాషణల్ని వింటున్నప్పుడు చాలా ఆనందం వేసింది. భాషపై పట్టు ఉంటేనే ఆ పాత్రను మరింతగా అర్థం చేసుకోవడంతో పాటు దానికి న్యాయం చేయగలమన్నది నా భావన అని అంటున్నది అనుపమ పరమేశ్వరన్. ఛలో సినిమాతో తెలుగులో చక్కటి శుభారంభాన్ని అందుకున్నది కన్నడ సొగసరి రష్మిక మందన. వినోదభరిత ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె అభినయానికి ప్రశంసలు దక్కాయి. నటనతో పాటు సొంతంగా డబ్బింగ్ చెప్పి ప్రతిభను నిరూపించుకున్నది. కష్టమని భావించకుండా ఓ బాధ్యతగా భావించాను కాబట్టే సులువుగా తెలుగు నేర్చుకున్నాను. ఇకపై నేను నటించే ప్రతి తెలుగు సినిమాలో నా పాత్రకు నేనే డబ్బింగ్ చెప్పుకుంటాను అని తెలిపింది రష్మిక మందన.



**అజ్ఞాతవాసితో..**

ఫిదా సినిమాలో స్వచ్ఛమైన తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన సంభాషణలకు ఫిదా కానీ వారు లేరంటే అతిశయోక్తికాదు. స్వతహాగా తమిళ అమ్మాయి అయినా ఆమె తొలి సినిమాతోనే తెలుగులో డబ్బింగ్ చెప్పుకున్నది. పల్లెటూరి అమ్మాయిగా క్లిష్టతరమైన పాత్రకు గాత్రాన్ని అందించి ప్రశంసల్ని అందుకున్నది. భానుమతి ఒక్కటే పీస్ హైబ్రిడ్ పిల్లా అంటూ చలాకీ మాటలతో ప్రేక్షకుల మనసుల్ని దోచుకున్నది. ఎంసీఏ చిత్రంలో కూడా సాయిపల్లవి స్వీయగళాన్ని వినిపించింది. తెలుగులోనే కాకుండా తమిళ, మలయాళ సినిమాల్లో సొంత గొంతునే వినిపిస్తున్నది సాయిపల్లవి. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం అజ్ఞాతవాసిలో కీర్తిసురేష్, అను ఇమ్మాన్యుయెల్ తొలిసారి తమ పాత్రలకు డబ్బింగ్ చెప్పుకున్నారు. వచ్చిరాని తెలుగులో వినూత్న యాసతో వీరు పలికిన సంభాషణలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చాయి. అలాగే ప్రచార వేడుకల్లో తెలుగులో మాట్లాడి ఆశ్చర్యపరిచారు. అలనాటి నటి సావిత్రి జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న మహానటి సినిమాలో కీర్తిసురేష్ తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకోనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తెలుగు అర్థం కాకపోవడంతో తొలినాళ్లలో చాలా ఇబ్బంది పడ్డాను. ఇప్పుడు ఫర్వాలేదు. భవిష్యత్తులో స్పష్టమైన తెలుగులో మాట్లాడితీరుతాను అని విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నది. కీర్తిసురేష్. జెంటిల్‌మెన్‌తో తెలుగు తెరకు పరిచయమైన కోలీవుడ్ సుందరి నివేథా థామస్ సైతం అరువు గొంతులపై ఆధారపడకుండా తొలి సినిమా నుంచే తన పాత్రలకు డబ్బింగ్ చెబుతున్నది. అర్జున్‌రెడ్డి సినిమాలో షాలిని పాండే తన అమాయకపు మాటలతో ఆకట్టుకున్నది. తొలి ప్రయత్నంలోనే తడబాటు లేకుండా తన పాత్రకు తానే తెలుగులో డబ్బింగ్ చెప్పుకున్నది. వీరితో పాటు మరికొందరు తారలు తెలుగులో తొలి సినిమాలతోనే తమ గళాన్ని తెరపై వినిపించే ప్రయత్నాలు చేస్తున్నారు.

**అగ్రనాయికల తీరు మారుతోంది..**



కొత్తగా ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న తారలంతా తొలి సినిమాతోనే తెలుగులో డబ్బింగ్ చెబుతుండటం, ప్రచార వేడుకల్లో అనర్గళంగా మాట్లాడుతుండటం సీనియర్ హీరోయిన్లను అంతర్మథనంలో పడేసింది. ఇన్నాళ్లు అరువు గొంతులపై ఆధారపడుతూ వచ్చిన వారు పునరాలోచనలో పడ్డారు. నిత్యామీనన్, తాప్సీతో పాటు ఒకరిద్దరూ మినహాయిస్తే సమంత, శ్రీయ, శృతిహాసన్, నయనతార, కాజల్ అగర్వాల్, త్రిష, అనుష్కతో పాటు పలువురు కథానాయికలు చిత్ర పరిశ్రమలోకి వచ్చి దశాబ్ద కాలం దాటినా ఇప్పటివరకు తెలుగులో డబ్బింగ్ చెప్పలేదు. నవతరం తారలతో పోటీపడి నెగ్గుకురావాలంటే తెలుగు భాషపై పట్టుపెంచుకోవడం తప్పదనే నిర్ణయానికివచ్చారు కొందరు సీనియర్స్. తెలుగు భాషలో ప్రావీణ్యం సంపాదించి సొంత గొంతు వినిపించాలని ఆరాటపడుతున్నారు. సీనియర్ కథానాయికల్లో తమన్నా తొలిసారి ఊపిరి లో డబ్బింగ్ చెప్పింది.



ఆ తర్వాత బాహుబలితో పాటు కొన్ని సినిమాల్లో ప్రయత్నాలు చేసినా అవి ఫలించలేదు. ఇటీవలే విడుదలైన స్కెచ్ తెలుగు అనువాదంలో తన పాత్రకు గళాన్ని అందించింది. అలాగే రకుల్‌ప్రీత్‌సింగ్ కూడా నాన్నకు ప్రేమతో, రారండోయ్ వేడుక చూద్దాం చిత్రాలకు సొంతంగా డబ్బింగ్ చెప్పింది. రాశీఖన్నా సైతం తొలిప్రేమ, టచ్‌చేసి చూడు సినిమాల కోసం తన గొంతును వినిపించాలని ఆరాటపడింది. కానీ సమయం లేకపోవడంతో డబ్బింగ్ చెప్పడం కుదరలేదని ఆమె పేర్కొన్నది. లావణ్య త్రిపాఠి సైతం ఇదే ఆలోచనలో ఉన్నది. వీరిబాటలోనే మరికొందరు సీనియర్స్ అడుగులు వేస్తున్నారు.

# మూడురోజుల పెళ్లి?



ఢిల్లీ సొగసరి శ్రీయ పెళ్లి వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. రష్యా క్రీడాకారుడు, వ్యాపారవేత్త ఆండ్రీ కొచీవ్‌తో ఈ సుందరి ఏడాదికాలంగా ప్రేమాయణం సాగిస్తున్నదని, త్వరలో ఈ జంట పెళ్లి చేసుకోబోతున్నారని ముంబయి సినీ వర్గాల్లో వినిపిస్తున్నది. అయితే సినిమాలు తప్ప తన వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడటానికి ఏమాత్రం ఇష్టపడని శ్రీయ తన పెళ్లి వార్తల్ని ఖండిస్తూ వస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సుందరి వివాహం కోసం రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయ్‌పూర్‌లో చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలుస్తున్నది. మార్చి 17నుంచి 19వరకు మూడురోజులు పెళ్లి వేడుకను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు శ్రీయ సన్నిహితులు చెబుతున్నారు. పూర్తి హిందూ సంప్రదాయ పద్ధతుల్లో పెళ్లి తంతును నిర్వహించబోతున్నారని తెలిసింది. తన పెళ్లి గురించి మీడియాలో చర్చ జరగకూడదనే ఉద్దేశ్యంతోనే వివాహ విషయాన్ని శ్రీయ గోప్యంగా ఉంచుతోందని అంటున్నారు. శ్రీయ పెళ్లి తాలూకు వార్తల్లో నిజమెంతో తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందేనని ఫిల్మ్‌నగర్ వర్గాలంటున్నాయి. శ్రీయ నటించిన గాయత్రి చిత్రం ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది.

# పవర్‌ఫుల్ ఆఫీసర్



శివ చిత్రంతో నాగార్జున-రామ్‌గోపాల్‌వర్మ ద్వయం తెలుగు చిత్రసీమలో సంచలనాల్ని సృష్టించారు. సరికొత్త ట్రెండ్‌కు నాంది పలికారు. అనంతరం వీరిద్దరి కాంబినేషన్‌లో అంతం, గోవిందా గోవిందా వంటి వినూత్న కథా చిత్రలొచ్చాయి. దాదాపు 24ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రామ్‌గోపాల్‌వర్మ దర్శకత్వంలో నాగార్జున ఓ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. కంపెనీ పతాకంపై రామ్‌గోపాల్‌వర్మ , సుధీర్‌చంద్ర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. తాజాగా ఈ చిత్రానికి ఆఫీసర్ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. మే 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. ఈ సినిమా తాలూకు టైటిల్, మోషన్‌పోస్టర్‌ను మంగళవారం దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ తన ట్విట్టర్ ఖాతా ద్వారా విడుదల చేశారు. ఈ సినిమాలో నాగార్జున పవర్‌ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కనిపిచంబోతున్నారు. తుపాకీ పట్టుకొని రౌద్రంగా కనిపిస్తున్న నాగార్జున ఫస్ట్‌లుక్ పోస్టర్ అభిమానుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్నది. ఈ చిత్రంలో నాగార్జున పాత్ర చిత్రణ నవ్య పంథాలో వుంటుందని, పోరాట ఘట్టాలు రొమాంచితంగా సాగుతాయని చిత్ర బృందం

### శ్రీలంక పర్యటన ముందు

# టీం ఇండియాకు గుడ్ న్యూస్!

## ఆటగాళ్ల జీతాలు పెంపు



ముంబయి: టీం ఇండియా ఆటగాళ్లకు బీసీసీఐ శుభవార్త అందించింది. మార్చి 3నుంచి జరిగే త్రికోణ సిరీస్ కోసం టీం ఇండియా ఆటగాళ్లు శ్రీలంక వెళ్లనున్నారు. అయితే అంతకు ముందే ఆటగాళ్ల జీతాలు పెంచుతున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. ఆటగాళ్లను మూడు కేటగిరీలుగా విభజించి.. జీతాలు పెంచనున్నట్లు పేర్కొంది. ఇందులో టెస్ట్‌లు, వన్డేలు, టీ-20లు ఆడే వాళ్లు ఏ+గా.. ఇతరులను ఏ, బీ కేటగిరీలుగా విభజించింది. ముంబయిలో జరిగిన ఓ సమావేశంలో బీసీసీఐ ఈ విషయాన్ని వెల్లడించింది. దీంతో కెప్టెన్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శిఖర్ ధవన్, హార్ధిక్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్ తదితర ఆటగాళ్లకు భారీగా వేతనాలు పెరుగనున్నాయి. అయితే ఇప్పటికే టెస్టుల నుంచి రిటైర్‌మెంట్ ప్రకటించిన మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీని ఏ+ కేటగిరీలో ఉంచడంపై పలు విమర్శలు వచ్చాయి. దీంతో ధోనీని ఈసారి ఆ కేటగిరీ నుంచి తప్పించే అవకాశాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది కోచ్ రవిశాస్త్రి, కోహ్లీ, ధోనీలు తమ జీతాలు పెంచాలని బీసీసీఐని కోరిన విషయం తెలిసిందే.

# అభినవ శంకరులు జయేంద్రసరస్వతి

### ధర్మస్థాపనకు స్వామీజీ మార్గం స్ఫూర్తిదాయకం .. సమాజ సేవతో స్వామీజీ జీవన్ముక్తులు

### ఆదిశంకరుల అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలి .. విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి

పెందుర్తిః కంచికామకోటి పీఠాధిపతి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతి మహాస్వామి వారు శివైక్యం చెందడం భారతజాతికి తీరని లోటు. దేశంలో వారు చేసే ధర్మ ప్రచారం ఏ పీఠాధిపతి చేయలేదని విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి పేర్కొన్నారు. బుధవారం కంచికామకోటి పీఠాధిపతి శివైక్యం చెందిన విషయం తెలిసిన వెంటనే చాలా విచారించిన మహాస్వామి జయేంద్ర సరస్వతితో తమ పీఠానికి గల అనుభవాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నారు. జయేంద్ర సరస్వతి మహాస్వామి వారు తన కొన ఊపిరి వరకు ధర్మం కోసం పర్యటించడం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. తమ పీఠానికి కంచికామకోటి పీఠానికి ఎంతో అవినాభావ సంబంధముందని పేర్కొన్నారు. మహాస్వామి ఎప్పుడు విశాఖపట్నం వచ్చినా తమ పీఠానికి ఆశీస్సులు అందించేవారన్నారు. దేశ ప్రజలకు,





పీఠాధిపతులకు కూడా వారి జీవన విధానం ఆదర్శప్రాయమన్నారు. వారియొక్క మార్గంలోనే మాలాంటి పీఠాలు ఎన్నో.. ఎన్నెన్నో.. ఆమోదయోగ్యంగా నడుస్తున్నాయని తెలిపారు. ఆదిశంకరాచార్యులు అనుసరించిన మార్గానే అనుసరిస్తూ కేవలం ఆధ్యాత్మిక చింతనతోపాటు, సామాజిక దృక్పథంతో పేదలకు సహాయం చేయాలని సదుద్దేశంతో కంటి ఆసుపత్రి, వైద్య శిబిరాలు, వేద పాఠశాలలు, ధర్మ పరిరక్షణ సంస్థలు ఇత్యాదివి అనేకంగా నడుపుతూ సమాజానికి ఎంతో మేలు చేకూర్చిన జీవన్ముక్తుడు మహా స్వామి అని పేర్కొన్నారు. వారు చాలా కాలం ఉండి మా అందరినీ నడిపిస్తారని అనుకున్నాము.. కానీ ఇంతలోనే వారు శివైక్యం చెందారన్ని విషయం చాలా బాధాకరమన్నారు. వారికి శ్రీ ఆదిశంకరులు వారి అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలి అని ఆ శంకరులను ప్రార్థిస్తున్నామని శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి తెలిపారు.

# భారీగా పతనమైన పసిడి ధర!


దిల్లీ: వరుసగా నాలుగు రోజుల నుంచి పెరుగుతూ వచ్చిన బంగారం ధరకు బ్రేక్ పడింది. బుధవారం ఒక్కసారిగా పసిడి ధర పతనమైంది. రూ.460లు తగ్గడంతో పది గ్రాముల బంగారం ధర రూ.31,390కి చేరింది. డాలరు విలువ పెరగడంతో అంతర్జాతీయంగా లోహ వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టాయని, వీటికి తోడు స్థానిక బంగారు ఆభరణాల తయారీదారుల దగ్గర నుంచి డిమాండ్ మందగించడంతో పసిడి ధర తగ్గినట్లు బులియన్ మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. అటు బంగారం బాటలోనే వెండి పయనించింది. రూ.250 తగ్గడంతో కేజీ వెండి ధర రూ.39,300కి చేరింది. పారిశ్రామిక వర్గాలు, నాణెల తయారీదారుల నుంచి డిమాండ్ లేకపోవడంతో వెండి ధర తగ్గినట్లు ట్రేడర్లు చెబుతున్నారు. ఇక అంతర్జాతీయంగా బంగారం ధర 0.07శాతం తగ్గడంతో ఔన్సు 1,316.80 డాలర్లు పలికింది. వెండి 0.37శాతం తగ్గడంతో ఔన్సు 16.32 డాలర్లు పలికింది.

# టెకీలకు షాక్

### ఆ కంపెనీలో తగ్గిన ఉద్యోగుల సంఖ్య

చెన్నై : దిగ్గజ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్‌లో 2017లో ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గింది. అమెరికా, యూరప్‌లో కంపెనీ ఉద్యోగుల సంఖ్య పెరగ్గా భారత్‌లో తగ్గుముఖం పట్టడం గమనార్హం. 2016 సంవత్సరాంతంలో భారత్‌లో కాగ్నిజెంట్ ఉద్యోగుల సంఖ్య 1,88,000లు కాగా 2017 సంవత్సరాంతానికి ఉద్యోగుల సంఖ్య 1,80,000కు పడిపోయింది. ఒక్క ఏడాదిలో 8000 మంది ఉద్యోగులు సంస్థను వీడారు. కృత్రిమ మేథ, ఆటోమేషన్ ఫలితంగా భారత్‌లో కాగ్నిజెంట్ ఉద్యోగుల సంఖ్య తగ్గిందని భావిస్తున్నారు. మరోవైపు ఇదే కాలంలో కాగ్నిజెంట్ అమెరికా ఉద్యోగుల సంఖ్య 2900 పెరిగి 50,400కు పెరగ్గా, యూరప్ ఉద్యోగుల సంఖ్య 2300 పెరిగింది. భారత్‌లో హైరింగ్ ఊపందుకుంటున్నా ఉద్యోగుల సంఖ్య తగ్గుముఖం పట్టడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.


# ఐపీఎల్‌లో డీఆర్ఎస్‌కు గ్రీన్ సిగ్నల్!




ముంబయి: అంపైర్ డిసీషన్ రివ్యూ సిస్టం (డీఆర్ఎస్)ను త్వరలో ప్రారంభంకానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 11వ సీజన్‌లో అమలు చేసేందుకు బీసీసీఐ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఐసీసీ అంపైర్ కోచ్ డెనీస్ బర్న్స్, ఆస్ట్రేలియా అంపైర్ పాల్ రైఫీల్ సహా పదిమంది అంపైర్లతో ఓ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి.. దీనిపై బీసీసీఐ చర్చించింది. అయితే డొమెస్టిక్ టోర్నమెంట్‌లో డీఆర్ఎస్ అమలుపై పలు విమర్శలు వచ్చినా.. వాటిని పట్టించుకోకుండా ఈ ఏడాది ఐపీఎల్‌లో డీఆర్ఎస్‌ను ప్రవేశపెట్టేందుకు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఐపీఎల్‌లో డీఆర్ఎస్ అమలు చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాం. అది ఈ ఏడాది సాధ్యపడింది. ఇప్పటికే ఐపీఎల్‌లో అంతర్జాతీయ విధానాలు కొన్ని పాటిస్తున్నాం. అలాంటప్పుడు డీఆర్ఎస్ ఉంటే తప్పేంటీ. గత ఏడాదిన్నర కాలంగా ఇండియా అంతర్జాతీయ మ్యాచుల్లో ఈ విధానాన్ని వినియోగిస్తుంది అని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. దీంతో డీఆర్ఎస్ ప్రవేశపెట్టనున్న రెండో డొమెస్టిక్ టోర్నమెంట్‌గా ఐపీఎల్ నిలిచింది. ఈ ఏడాది ఏప్రిల్ 4 నుంచి ఐపీఎల్ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.

# శ్రీశైలం వెళ్లే దారిలో పెద్ద పులి

నాగర్‌కర్నూల్ : అచ్చంపేట నుంచి శ్రీశైలం వెళ్లే దారిలో పెద్ద పులి కనిపించింది. దోమలపెంట చెక్‌పోస్టునకు 3 కిలోమీటర్ల దూరంలో రోడ్డుపై వెళ్తున్న పులిని కొందరు తమ సెల్‌ఫోన్లలో బంధించారు. దీంతో వాహన దారులు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల నిర్వహించిన పెద్ద పులుల గణనలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో పదుల సంఖ్యలో పెద్ద పులులు ఉన్నట్లు తేల్చిన విషయం విదితమే



### 2019 ప్రపంచకప్ తర్వాతే

# రిటైర్మెంట్‌పై నిర్ణయం

### ఐపీఎల్ కోసం ఎదురు చూస్తున్నా .. యువరాజ్ సింగ్



ముంబయి: 2019 ప్రపంచకప్ తర్వాతే రిటైర్మెంట్‌పై ఓ నిర్ణయం తీసుకుంటానని టీమిండియా క్రికెటర్ యువరాజ్ సింగ్ స్పష్టం చేశారు. గతేడాది జూన్‌లో చివరిసారిగా అంతర్జాతీయ వన్డే మ్యాచ్ ఆడిన యువరాజ్ జట్టులో స్థానం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఈ నేపథ్యంలో రిటైర్మెంట్‌పై వస్తున్న ప్రశ్నలపై యూవీ ఓ స్పోర్ట్స్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చాడు.

ఐపీఎల్ కోసం ఎదురు చూస్తున్నా. 2019 ప్రపంచకప్‌కు ఎంపికవ్వడానికి ఉపయోగపడే ఈ టోర్నీ నాకెంతో ముఖ్యం. నేను 2019 వరకు క్రికెట్ ఆడాలనుకుంటున్నాను. ఏదైమైనా నా రిటైర్మెంట్ నిర్ణయం 2019 తర్వాతే ప్రకటిస్తా. నా కెరీర్ తొలి 6-7 ఏళ్లు అద్భుతంగా సాగింది. కానీ గొప్ప ఆటగాళ్లు ఉండటంతో టెస్టు మ్యాచ్‌లో అవకాశాలు రాలేదు. అవకాశం వచ్చినప్పుడు క్యాన్సర్ చికిత్స తీసుకుంటున్నాను. ఏ సమయానికి ఏం జరుగుతుందో తెలీదు. ఏది మన చేతుల్లో లేదు. నేనిప్పుడు కేవలం నా ఆటపైనే దృష్టి సారించాను.అని యువీ చెప్పుకొచ్చాడు.

ఇక దక్షిణాఫ్రికా గడ్డపై కోహ్లీ సేన విజయంపై స్పందిస్తూ.. ఆటగాళ్లు గొప్ప ప్రదర్శన ఇచ్చారని, ముఖ్యంగా విరాట్ కెప్టెన్‌గా ముందుండి నడిపించాడని కొనియాడాడు. స్పిన్నర్లు కుల్దీప్, చాహల్‌లు అద్భుతంగా రాణించారని చెప్పుకొచ్చారు. అండర్-19 ప్రపంచకప్ సాధించిన యువ ఆటగాళ్లకు ఐపీఎల్ చక్కని వేదికని ఈ సిక్సర్ల సింగ్ చెప్పుకొచ్చాడు. ఈ టోర్నీని ఆస్వాదిస్తూ.. మరింత రాటుదేలుతారని యువీ అభిప్రాయపడ్డాడు.

# దివికేగిన శ్రీ(సినీ)దేవి





## అభిమాన తారకు అంతిమ వీడ్కోలు








VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com